ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Reg. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం *

బర్త్‌డే అండ్ వెడ్డింగ్ కేక్స్
స్పెషలిస్ట్స్
KARACHI BAKERY
మోజంజాహీ మార్కెట్, సికింద్రాబాద్ బ్యాంక్ ఎదురుగా, హైదరాబాద్, ఫోన్. 43502
(KHAN & SONS)

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

112291

మీనాక్షి పంపులు, మోటార్లు
M/I
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఆమోదించబడినది
Sales Branch Meenakshi Industries,
5-1-526/2, Hill Street Ranigunj,
Secunderabad Phone No. 72996

సంపుటి 11 : సంచిక 125 * సికిందరాబాద్ 6—2—1971 శనివారం * 6 పేజీలు : 13 పైసలు

విమానం మళ్లించిన దుండగుల అప్పగింతకై పాకిస్తాన్‌కు అభ్యర్థన

ఢిల్లీలో పోలీసులతో ఘర్షణలో 280 మంది ప్రదర్శకులకు గాయాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 (పి టి ఐ)

భారత విమానాన్ని బలప్రయోగంతో లాహోర్‌కు మళ్లించుకొని వెళ్లి అక్కడ పేల్చివేసిన దుండగులను వెంటనే అప్పగించాలని భారత ప్రభుత్వం నేడు పాకిస్తాన్‌ను కోరినది

భారతీయులైన ఈ దుండగులు భారతీయ చట్టాల దృష్ట్యా తీవ్రమైన నేరాలకు పాల్పడినారు కాబట్టి వారిపై గల నేరాల విచారణ భారత దేశంలో జరుగవలసి యున్నదని అక్కడ పాకిస్తాన్ హైకమిషనర్‌కు అందజేసిన లేఖలో భారత ప్రభుత్వం వివరించినది

నేరస్థుల మార్పిడికై భారత పాకిస్తాన్ల మధ్య ఎట్టి ఒప్పందం లేనప్పటికీ దుండగులను అప్పగించాలన్న కోర్కెను పాకిస్తాన్ తీర్చుతుందోలేదో తెలుసుకొనడానికి భారత ప్రభుత్వం ఉత్సాహంతో వేచియున్నది.

పోలీసులతో ప్రదర్శకుల ఘర్షణ

ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్ కార్యాలయం ఎదుట ప్రదర్శనలు జరుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీ ప్రయోగం చేయడాన్ని నిరసిస్తూ పోలీసులకూ మధ్య జరిగిన తీవ్ర ఘర్షణలో ఇందుమందికి పైగా పోలీసులతో సహా మొత్తం రెండు వందల మంది వ్యక్తులకు గాయాలు తగిలాయి 2500 మందికి గాయపడినట్లు ఈ సాయంకాలం పోలీసుల అంచనాలు తెలియజేశాయి

వేల సంఖ్యలో ప్రజలు గుమిగూడి ప్రదర్శనలు జరుపుతూ హైకమిషన్ కార్యాలయంపైకా పోలీసులపైనా రాళ్లు రువ్వుతూ ఉండగా వారిని చెదరగొట్టటానికై పోలీసులు లాఠీచార్జి చేయడమూ కొన్ని వందల సార్లు బాష్పవాయువును ప్రయోగించడమే కాక ఆరుసార్లు ఆకాశంలోకి కాల్పులు జరిపారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటి సారిగా అత్యధిక సంఖ్యలో నిరోధ సాధనమైన బాష్పవాయు ప్రయోగం నేడు జరిగినది.

లాహోర్‌లో భారత విమానాన్ని పేల్చివేసిన సందర్భంగా ఉద్రేకులైన భారత ప్రజలు ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్ కార్యాలయం ముందు ప్రదర్శనలు జరుపుతూ హైకమిషన్ కార్యాలయంలోనికి ప్రవేశించ ప్రయత్నిస్తుండగా వారికివారిని నిరోధిస్తూ హైకమిషన్ కార్యాలయాన్ని కాపాడ కాస్తున్న పోలీసు దళాలకూ మధ్య నేడు మూడవ రోజున తీవ్రమైన ఘర్షణ చెలరేగింది

కాల్పులు జరిపేముందు ఢిల్లీజిల్లా మెజిస్ట్రేటు శ్రీ జి కె అరోరా ప్రదర్శకులను హెచ్చరిస్తూ హింసాకాండకు తలపడవద్దని రాళ్లు రువ్వటం మానివేయవలసినదనీ కోరారు. కాని ఆ ప్రయత్నాలు విఫలమైనందువల్ల ఆ విద్యార్థి ప్రదర్శకులనుకయి పెద్దే నిమిత్తం ఆకాశంలో కాల్పులు జరపవలసి వచ్చినదని పోలీసులకు ఉత్తరువులు జారీచేశారు

కాల్పులు పారిపోయినా కాగానే విద్యార్థి ప్రదర్శకులు చెలాచెదరు అయిపోయినారు. కాని వెంటనే హైకమిషన్ కార్యాలయం వైపునకు నడవ ప్రారంభించారు

ప్రదర్శకులలో చాలమంది పోలీసులకు భారీచూపినూ కాల్పులు జరపవలసిందీ ఆకాశంలోకాదనీ తమ మీదనే కాల్పులు జరపండనీ పిరాచేశారు. కోరారు "అతి అవమానాన్ని భరించి ఊరుకొనటం కంటె చావటమే మేలు" వారు నినాదాలు చేశారు

ఉదయంనుండియే వివిధ కళాశాలల విద్యార్థులు కొద్దికొద్దిగా పాకిస్తాన్ హైకమిషన్ కార్యాలయం ముందు గుమిగూడటం ప్రారంభించారు ఉదయం 11 గంటలయేసరికి పదివేలకుపైగా ప్రదర్శకులు అక్కడకు చేరారు

ఒక్కవెయ్యి మందికి పైగా ఇనుప వలలతో చుట్టిన పోలీసులు ప్రదర్శకులను హైకమిషన్ వైపునకు రానీయకుండా ఇనుప కమ్మీలతోనూ, కర్రలతోనూ అవరోధాలను ఏర్పాటుచేశారు

11-30 గంటలయే సరికి ప్రదర్శకుల సంఖ్య మరింతగా పెరిగిపోవటంతో వారు ఇనుప కమ్మీల అవరోధాలనూ, ర్రాళ్ళతో కట్టబడిన అవరోధాలనూ తొలగించుకొని హైకమిషన్ అధికారుల నివాస గృహాలవైపుగా వెళ్ళారు

ఈ సంఘర్షణంగా జిల్లా మెజిస్ట్రేట్ కాల్పులు జరపటానికి ఉత్తర్వులిచ్చారు. దీనికి ప్రతిక్రియగా ప్రదర్శకులు పోలీసులపై రాళ్లు రువ్వటమూ బందలను విసరి వెయ్యటం ప్రారంభించారు

మొదటి పర్యాయం పోలీసులకూ విద్యార్థి ప్రదర్శకులకూ మధ్య ఘర్షణ జరిగినప్పుడు జరిగిన బాష్పవాయు ప్రయోగమూ, లాఠీ చార్జీలు 'ఏమీ' ప్రయోజనాన్ని సాధించలేకపోయాయి పోలీసులుతెచ్చిన బాష్పవాయు తూటాలు అయిపోతూ ఉండటంవల్ల రెండుసార్లు ప్రత్యేక వాహనంలో వాటిని పోలీసు కార్యాలయాలనుండి తెప్పించవలసి వచ్చింది

గుర్రాలపై వచ్చిన పోలీసుల దళాన్ని [illegible] మళ్లించివేశారు

తర్వాత కోపోద్రిక్తులైన ప్రదర్శకులు హైకమిషన్ సమీపంలో నిలిచిఉన్న పోలీస్ వ్యాన్‌కు నిప్పంటించి తగుల బెట్టారు. అగ్నిమాపకదళం అక్కడకు చేరుకొనే లోగానే ఆ వ్యాన్ పూర్తిగా తగలబడిపోయింది టాస్ప్‌మిటర్‌నూ, వైర్‌లెస్ సాధనాలను మాత్రమే పోలీసులు వ్యాన్ నుండి సంరక్షించుకోగలిగారు

పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ వి రోషా జిల్లా మాజిస్ట్రేటు ఈ పరిస్థితిని గూర్చి ఇంకా ఉన్నతాధికారులతో సంప్రదించి హింసాపూరితులైన ప్రదర్శకు

(మిగతా 2వ పేజీలో)

అపోలో 14 వ్యోమగాములు-కమాండర్ అలన్. బి. షెప్డ్ జూనియర్ (మధ్య ఉన్న వ్యక్తి) కమాండ్ పైలట్ స్టువర్ట్ ఎ రూసా (ఎడమ ప్రక్కన ఉన్న వ్యక్తి) చంద్రనౌక పైలట్ ఎడ్గర్ డి. మిచెల్ (కుడి ప్రక్కన ఉన్న వ్యక్తి)- ముగ్గురిని చంద్రనౌక నమూనాతో చూడవచ్చు.

రావల్పిండిలో మన దౌత్యకార్యాలయం ఎదుట ప్రదర్శనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 (యు ఎన్ ఐ)

ఇస్లామాబాద్‌లో భారత హైకమిషనర్ కార్యాలయం ఎదుట ప్రదర్శనలు జరుపుతున్న గుంపును చెదరగొట్టడానికి పోలీసులు స్వల్పంగా లాఠీ చార్జీ జరిపారని పాకిస్తాన్ రేడియో నేటి రాత్రి ప్రకటించినది

ప్రదర్శనలు జరిపినది "స్థానిక కాశ్మీరియు"లనీ, వారు భారత హైకమిషన్ భవనంలోకి చొరబడడానికి యత్నించగా పోలీసులు నిరోధించారని ఆ ప్రకటన తెలుపుతున్నది

చంద్రోపరితలంపై అపోలో-14 అవతరణ

స్పేస్‌సెంటర్ ఫిబ్రవరి 5 (ఎ.ఎఫ్.పి ఏ.పి.)

అపోలో—14 ల్యూనార్ మాడ్యూలు "అంటారెస్" దానిలోని ఇద్దరు వ్యోమగాములతోసహా నేడు మధ్యాహ్నం రెండు గంటల 48నిమిషాలకు చంద్రోపరితలంపై సురక్షితంగాదిగినట్లు హ్యూస్టన్ స్పేస్‌సెంటర్ అధికారులు నేడు ప్రకటించారు

ల్యూనార్ బయిలుదేరేముందు సాంకేతికమైన కొన్ని సంఘటనల కారణంగా 40 నిమిషాలు ఆలస్యమైనదనీ అదే విధంగా చంద్రోపరితలంపై దిగడం ప్రారంభించడానికి ముందు మాడ్యూలు గ్రైడెన్సు కంప్యూటర్‌లో లోపం కనిపించింది

అయితే అనుకున్న ప్రకారం "ప్రమరో ప్లాటూ" పాంతంలోనేవో మనౌకదిగిందని వీరు తెలియజేసారు.

చంద్ర కక్ష్యనుండి వ్యోమనౌక భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం రెండు గంటల 35 నిమిషాలకు బయటపడింది అయితే ఈ నౌక చంద్రోపరితలానికి 17 కిలో మీటర్ల ఎత్తునుండి దిగడం ప్రారంభించినది

మొత్తం 11 నిమిషాల 52 సెకనుల కాలంలో చంద్రనౌకను వ్యోమయాత్రికులు సురక్షితంగా దింపగలిగారు "వారు చంద్రోపరితలంపై అత్యంత అనుకూల ప్రదేశంలో నౌకను దింపగలిగారు

చంద్ర నౌక దించిన సమయం అత్యంత అనుకూలంగాను సుందరంగాను ఉన్నదని వ్యోమగామి షెపర్డ్ తెలియజేసారు

వాస్తవం వ్యోమనౌక దిగిన "ఫ్రమరో" ప్రాంతం అంతకు మెరలు అపోలో-18 దిగడానికి ఎంపికచేసిన స్థలమే ఈ ప్రదేశం పర్చిక బయళ్ళతో కూడి చంద్రునికి మధ్య భాగంలో ఉన్నట్టు భూమిపై ఉన్న వారికి కనిపిస్తుంది

వ్యోమనౌక చంద్రోపరితలానికి చేరువవుతున్న కొద్దీ నౌకలోని ఇంధనం పరిస్థితిని నౌక చంద్రోపరితలానికి ఎంత దూరంలో ఉన్నదీ షెపర్ స్పేస్ సెంటరుకు తెలుపుతూ వచ్చారు

వ్యోమనౌక చంద్రోపరితలంపైకి దిగుతున్నప్పుడు షెపర్డు పంపిన సంకేతాలు ఈ క్రింది విధంగా ఉన్నవి

"ఇంధనం బాగానే ఉన్నది ఇంధనం ఎక్కువగా ఉన్నది"

"పదిశాతం ఇంధనం 170 అడుగులు"

"అరు శాతం ఇంధనం 110 అడుగులు

"ఇప్పుడు అక్కడ దూళి ఉన్నది"

105 అడుగులు 40 అడుగులు అంటూ అయన అదపతదపనకు స్పేస్ సెంటర్ వారికి చెప్పసాగారు

మూడు అడుగుల ఎత్తున ఉండగా ఇది ఎంతో సుందరంగాఉన్నదని అయన ఆహ్లాదాన్ని వ్యక్తం చేసారు

చంద్రోపరితలంపైకి దిగగానే వ్యోమగాములు షెపర్డ్ మిచెల్‌లు ఇద్దరూ మాడ్యూలును పరిశీలించడం ప్రారంభించారు మాడ్యూలుకు ఏవైనా లీటలు ఏర్పడాయేమోనని పరిశీలించారు ఒక వేళ ఏవైనా లీటలు కనబడితే అవసరమైతే తిరిగి చంద్రోపరితలంపై నుండి వ్యోమనౌకను పైకి లేవదానికై వారు-నౌకను క్షుణ్ణంగా పరిశీలించారు-

చంద్రోపరితలంపై దిగడానికి వ్యోమగాములు ఇద్దరూ నేడు ఉదయం 10:20

(మిగతా 2వ పేజీలో)

సాదిక్ పెత్తక ప్రధాన వల్లనే జాతీయ తిరేక శక్తుల విజృంభణ

భారత విమానాన్ని లాహోర్‌లో పేల్చివేయటంపై సోంధీ విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 (పి టి ఐ)

మూడు రోజుల కితం భారత విమానాన్ని దుండగులు మళ్లించుకొనిపోయి లాహోర్‌లో పేల్చివేసిన సంఘటనపై వివిధ నాయకులు వెలువరించిన అభిప్రాయాలతోపాటు భారతీయ జనసంఘ్ నాయకుడు శ్రీ ఎమ్ ఎల్ సోంధీ ఈ సంఘటనకు మూలకందమైన వివరాలను గూర్చి కూలంకషంగా చర్చిస్తూ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి ఎమ్. సాదిక్ అనుసరిస్తున్న పెత్తకవిధానం వలనే భారతదేశ రక్షణ నిష్ప్రయోజనకరమైన భారత వ్యతిరేక శక్తులు కాశ్మీర్‌లో మూకుమ్మడిగా ప్రవేశించటానికి అవకాశం కల్పించినదనీ జమ్మూ కాశ్మీర్‌లను పాకిస్తాన్‌గా కలుపుకొనటానికై ఫారంభించిన ఉద్యమానికి ఇది పదమ దశ అనీ శ్రీ సాదిక్ ఈ విషయానికి బాధ్యత వహించి దుందగా ఇను అరికట్టటానికై కఠిన చర్యలు తీసుకోవాలనీ చెప్పారు

అంతర్జాతీయ పౌరవిమానయాన సంస్థ-అర్జంటినా

ఈ సంఘటనపై వ్యాఖ్యానిస్తూఅసియా ఖండంలో విమానాలను దుండగులు మళ్లించుకొని పోవటం పెచ్చు పెరిగిపోకుండా ఉండేందుకే పాకిస్తాన్ తీవ్రమైన చర్యలు తీసుకొనటం అవసరమని అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ కోరింది.

భారత విమానాన్ని ఘాతుకులు నిప్పుపెట్టి దుందగులను శిక్షించటం ద్వారా ఇక ముందు ఇటువంటి సంఘటనలు జరుగకుండా నిరోధించటం అవసరమని అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ అర్జంటినా అధ్యక్షుడు డాక్టర్ వాల్టర్ బినామి పాకిస్తాన్ అధికారులను కోరారు

యూనస సలీమ్-అలిమర్

కేంద్ర రైల్వేల శాఖ డిప్యూటిమంత్రి శ్రీ మహమ్మద్ యూనస్ సలీమ్ లాహోరులో భారత విమానం పేల్చివేతను తీవ్రంగా ఖండిస్తూ పాకిస్తాన్ సమర్థిస్తున్న ఇటువంటి చర్యలు భారతదేశం పాకిస్తాన్‌ను బలంగా తిప్పికొట్టేందుకు అర్హత కల్గిస్తున్నాయనీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మసానీ-రాజ్‌కోట్

స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎమ్. ఆర్ మాసానీ ఈ విషయంలో పాకిస్తాన్ పాత్రను ఖండిస్తూ, విమానాన్ని బలవంతంగా మళ్లించుకొని వచ్చిన దుండగులకు పాకిస్తాన్ అధికారులు బేషరతుగారాజకీయ ఆశ్రయమివ్వటమేగాక విమానము అందులోని సామాగ్రి భద్రతకై తగు జాగ్రత్త వహించక పోవడం హేయమైన తప్పిదం అని ఒక ప్రకటనలో తెలియజేశారు

విమానంపేల్చివేత విషయంలో పాకిస్తానీ న్యాయవిచారణ జరిపాలని తూర్పు పాకిస్తాన్ నాయకుడు ముజిబుర్ రహమాన్ కోరటంపట్ల శ్రీ మాసానీ హర్షం వ్యక్తంచేసారు

సాదిక్-జమ్మూ

లాహోర్‌లో భారత విమానాన్ని పేల్చివేయటంతో జరిగిన సంఘటనలు [illegible]

(మిగతా 2వ పేజీలో)

బరోడాలో కాల్పులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 (యు ఎన్ ఐ)

భారత విమానం మళ్లింపు, దహనం పట్ల నిరసనగా నేడు పెక్కుచోట్ల ప్రదర్శనలు జరిగినవి ఢిల్లీలో బరోడాలో కాల్పులకు దారితీసినవి.

దేశంలో మరి పెక్కు చోట్ల నిరసన ప్రదర్శనలు జరిగినవి

ప్రధాని, ముఖ్యమంత్రి పదవుల్లో ఉండవచ్చునని మద్రాసు హైకోర్టు తీర్పు

సుప్రీం కోర్టులో అప్పీలుకై పిటిషనర్లకు అనుమతి

మద్రాసు ఫిబ్రవరి 5 (యు ఎన్ ఐ)

లోక్‌సభ రద్దుతో మంత్రివర్గం కూడా రద్దయిపోగలదని కొత్తలోక్‌సభ ఎన్నికల తరువాత మంత్రివర్గం ఎన్నిక జరిగేదాకా రాష్ట్రపతి దేశ పరిపాలనాధికారాన్ని స్వీకరించాలన్న వాదాన్ని మద్రాసు హైకోర్టు పూర్తిగా నేడు త్రోసిపుచ్చినది

ప్రధాన న్యాయమూర్తి శ్రీ టి రామప్రసాదరావు న్యాయమూర్తులు శ్రీ వి వి రామవన్‌లు తమ తీర్పును వివరంగా నకారణంగా నేడు ప్రకటించారు

లోక్‌సభ రద్దయిన తర్వాత ఏ అధికారాన్ని పురస్కరించుకొని ప్రధాన మంత్రి పదవిలో కొనసాగుతున్నదో ప్రశ్నిస్తూ కోవారంటో రిట్‌ను జారీ చేయవలసినదిగా పెట్టుకున్న దరఖాస్తును హైకోర్టు తోసిపుచ్చినది ప్రధానమంత్రితో పాటు మద్రాసు ముఖ్యమంత్రి తదితర మంత్రులకు వ్యతిరేకంగా కూడా ఈ రిట్ దరఖాస్తు దాఖలైనది (మద్రాసు విధాన సభకూడా రద్దయిన సంగతి విదితమే తెలసినదే)

అయితే ఈ వ్యవహారంలో రాజ్యాంగ సమస్య ఇమిడి ఉన్నందున పిటిషనర్లు ఎపీంకోర్టులో అప్పీలు చేసుకోవడానికి హైకోర్టు అనుమతిని ఇచ్చినది.

రాష్ట్రపతి స్వయంగానిర్ణయంతీసుకొని పరిపాలనా బాధ్యతలను చేపట్టే నందర్భాన్ని రాజ్యాంగంలో ఎక్కడా పొందుపరచలేదని హైకోర్టు తీర్పులో వివరించారు

మంత్రివర్గం లేనందున ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణ స్థంభించిపోయే క్షణం ఎదీ అనన్నందుకాదని దీనితాత్పర్యం సరియైనదిగా ఉన్నా ముందుగానే లోక్‌సభను రద్దుచెయ్యవలసినదిగా రాష్ట్రపతికి సూచించే అధికారం ప్రధాన మంత్రికి ఉన్నది. అదే విధంగా ప్రధానమంత్రి సూచనను అంగీకరించి తదనుగుణంగా చర్య తీసుకునే అధికారం రాష్ట్రపతికి ఉన్నది ఈ విధంగా లోక్‌సభ రద్దయిన సందర్భంలో కొత్తలోక్‌సభ కొత్తమంత్రి వర్గం ఎన్నికయ్యేవరకు ఇదివరకటి మంత్రివర్గమే అధికారంలో కొనసాగడం న్యాయోచితమైనదని కోర్టు అభిప్రాయపడినది

ఉపశమనాడు ముఖ్యమంత్రి తదితర మంత్రుల విషయంలోనూ ప్రధానమంత్రి విషయంలో చెప్పిన కారణాలే వర్తిస్తాయని తీర్పులో వివరించారు

అర్ధాంతర ఎన్నికలు

మరికొందరు అభ్యర్థులు నేడు నామినేషను దాఖలు చేయడంతో సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుండి పోటీచేస్తున్న అభ్యర్థుల సంఖ్య 7కు పెరిగినది హైదరాబాద్ నియోజకవర్గానికి మరిద్దరు నేడు నామినేషన్లు దాఖలు చేసారు ఇక్కడి అభ్యర్థుల సంఖ్య 8 కు పెరిగినది.

సికింద్రాబాద్ నుండి టి. పి సి సి అభ్యర్థి శ్రీమతి సదాలక్ష్మి ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ ఎండేమాతరం రామచందర్‌రావు నేడు తమ నామినేషన్లు దాఖలు చేసారు.

హైదరాబాద్ నుండి టి పి ఎస్ అభ్యర్థి శ్రీ మల్కాజీ, టి పి సి సి అభ్యర్థి శ్రీ జహీరుజ్జమా అన్సారీ నేడు తమ నామినేషను దాఖలుచేసారు అదికార కాంగ్రెస్ బలపరచున్న శ్రీ తాయణ్ణీ, ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ కె ఎమ్. అన్సారీ, ఆర్. సి ఐ అభ్యర్థి శ్రీషాఅలీ లోగడ నామినేషన్లు దాఖలు చేసారు

విజయవాడ నియోజకవర్గంనుండి అధికార కాంగ్రెస్ అభ్యర్థిగా కేంద్ర మంత్రి శ్రీ కె ఎల్ రావు నేడు నామినేషన్ దాఖలు చేసారు

కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం నుండి కేంద్ర డిప్యూటి మంత్రి శ్రీ టి. పార్థసారథి నిన్న తమ నామినేషన్ దాఖలుచేసారు ఇదేస్థానం నుండి శ్రీ నాగశేషాద్రి అధికార కాంగ్రెస్ రల్మా అభ్యర్థిగా నిన్న నామినేషన్ దాఖలు చేసారు శ్రీకాకుళం నియోజకవర్గంనుండి స్వతంత్ర పార్టి నాయకుడు శ్రీ ఎస్ జి రంగా నిన్న నామినేషన్ దాఖలు చేసారు శ్రీ గొట్టి లచ్చన్నకూడా కడే నియోజకవర్గం నుండి నామినేషన్ దాఖలు చేసారు గుంటూరు నియోజకవర్గంనుండి ఇండిపెండెంటు అభ్యర్థిగా శ్రీ గుత్తికొండ వరహారి నామినేషన్ దాఖలు చేసారు

ఇతర నియోజక వర్గాలనుండి నిన్న నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు-

కావలి-శ్రీ జి ఎలమందారెడ్డి, శ్రీ ఎస్. సుబ్బరాయుడు. నల్లగొండ - వి. మల్లేశం; రాజమండ్రి-సి హెచ్ నర్సింహం (విద్యుచ్ఛక్తిలోటు ధర్నా) ఏలూరు - ఎర్రమిల్లి నర్సింహరావు గుడివాడ - మానికొండ సుబ్బారావు, (మార్క్సిస్టు) పార్వతీపురం శ్రీ వి నర్సింహారావు, శ్రీ బి సత్యనారాయణ (అదికార కాంగ్రెస్) పెద్దపల్లి యు తులసిరామ్, విశాఖపట్టణం శ్రీ తెన్నేటి విశ్వనాథం, కాకినాడ శ్రీ వి. వెంకట నర్సింహరాజు శ్రీ వి వెంకటరమణ; డాక్టర్ వి వి ఎన్ రాజు (జననమ్) విత్తూరు - శ్రీ సి వి ఎల్ నారాయణ; నరసారావుపేట - శ్రీ ఎస్ విజయకుమార్ శ్రీ చేకూరి లక్ష్మీకాంతరావు; నెల్లూరు-శాసనసభ్యుడు శ్రీ స్వర్ణవేమయ్య శ్రీ మంగళగిరి నానాదాస్, అనంతపూర్-శ్రీరామయ్య, సిద్దిపేట- వజాసమితిఅభ్యర్థి శ్రీ జి. వెంకట స్వామి, నర్సాపూర్-ఘంటా అరుగోకుమార్; భద్రాచలంనుండి

(మిగతా 2వ పేజీలో)

స్వరణ్‌సింగ్, ఎస్.ఎస్. ద్వివేదీ ప్రభృతుల నామినేషన్లు దాఖలు

బొంబాయి ఫిబ్రవరి 5 (ఎటిఐ)

ఫిబ్రవరి 8వ తేదీలో నామినేషన్లను వెయ్యడం ఆఖరియ్యే 6 రాష్ట్రాలకు 5 కేంద్ర పాలిత ప్రాంతాలనుండి 128 సీట్లకు నేడు మరి కొన్ని నామినేషన్లు దాఖలైనవి

నేడు నామినేషన్లు దాఖలుచేసిన వారిలో విదేశీ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ (జలంధర్) కమ్యూనిస్టు నాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జి (తటస్థ్యకుల కత్తా) స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీఎన్ జి రంగా (శ్రీకాకుళం) వి ఎస్ వి నాయకుడు శ్రీ నరేంద్రనాథ్ ద్వివేది (కేంద్రపర) జననాయకుడు శ్రీఎం.ఎల్. సోంధీ

కేంద్ర పాలిత ప్రాంతమైన పాండిచెరిలోని ఒకేఒక లోక్‌సభ స్థానానికి శ్రీ మోహనకుమారమంగళం నామినేషన్ వేశారు.

ఢిల్లీ

న్యూఢిల్లీ,

కేంద్రపాలిత రాష్ట్రం ఢిల్లీలో నేడు నామినేషను దాఖలుచేసినవారిలో రద్దయిన లోక్‌సభలో జనసంఘం నాయకుడు శ్రీ ఎం ఎల్ సోంధి ఢిల్లీప్రదేశ్ అధికార కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హెచ్ కె ఎల్ భగత్‌లు ఉన్నారు

న్యూఢిల్లీ నియోజకవర్గంనుండి శ్రీ సోంధీ తిరిగి నామినేషను దాఖలుచేశారు తూర్పు ఢిల్లీ నియోజకవర్గంలో శ్రీ హరదయాల్ దేవగుణలతో శ్రీ భగత్ పోటీ పడ్డారు

ఔటర్ ఢిల్లీ నియోజకవర్గంలో ఎస్ ఎస్ పి అభ్యర్థి శ్రీ మెహర్‌చంద్, బి కె డి అభ్యర్థి శ్రీ త్రిలోక్‌చంద్ శర్మలతోపోటీకి మొట్ట మొదటి సారిగా విశాల హర్యానా పార్టి అభ్యర్థి శ్రీ భగవాన్‌సింగ్ నామినేషను వేశారు

కరోల్‌బాగ్‌నుండి శ్రీ సోహన్‌లాల్ (అదికార కాంగ్రెస్) బాందనీ చౌక్‌నుండి శ్రీ బలంత్‌సింగ్ (ఇం) తూర్పుఢిల్లీ నుండి శ్రీ కేశవదేవ్ (ఇండి) శ్రీ టి ఆర్ పర్మ (బి కె. డి దక్షిణఢిల్లీనుండి శ్రీ రామమోహన్‌దూబే (వి. ఎస్ పి) నేడు నామినేషన్లు దాఖలు చేశారు.

బీహారు

పాట్నా: కుంతి నియోజక వర్గంనుండి దాఖలైన కేంద్రప్రభుత్వ మాజీమంత్రి శ్రీమతి జహాన్ ఆరా జైపాల్‌సింగ్ నామినేషనును నిన్నరిటర్నింగ్ ఆఫీసరు తోసిపుచ్చారు కుంతి నియోజకవర్గం గిరిజనులకు కేటాయించినది శ్రీమతి జహాన్ ఆరా గిరిజన తెగకు చెందినవారుకారని అభ్యంతరం

రాజ్యసభ సభ్యురాలుగా ఉండి ఉపమంత్రిగా వ్యవహరించిన శ్రీమతి జహాన్ ఆరా రాజ్యసభ నాయకత్వం గడువు ముగిసిన తర్వాత, తిరిగి నామినేటు కానందుకు రాజీనామా చేశారు.

కుంతి నియోజకవర్గంలో దాఖలైన పరో 14 మంది అభ్యర్థుల నామినేషన్లు లోహార్ దాగనుండి దాఖలైన 10 నామినేషను రాంచీ నుండి దాఖలైన 19 నామినేషన్లు నకమంగా తిస్కరించబడ్డాయి తీర్పుచెప్పారు

ధనబాద్ నియోజక వర్గంనుండి దాఖలైన 29 నామినేషన్లలో ముగురు ఇండిపెండెంటు అభ్యర్థులు శ్రీ అవధ్ నారాయణ్ పాండే. శ్రీ బార్లమ్ బాయాన్ శ్రీ సోమనాథ్ పాండేల నామినేషన్లను త్రోసిపుచ్చారు

(మిగతా 6వ పేజీలో)

ఆస్కాంలో 20 వేల మంది తంతి సిబ్బంది సమ్మె

టెలిఫోన్, టెలిగ్రామ్ సౌకర్యాల స్తంభన

షిల్లాంగ్, ఫిబ్రవరి 5 [పి.టి ఐ]

అస్సాంతోసహా భారత దేశంలోని తూర్పు రాష్ట్రాలలో దాదాపు ఇరవై వేల మంది టెలిగ్రాఫ్ టెలిఫోన్ పనివారలు సమ్మెను ప్రారంభించి నేటికి నాలుగవ రోజు ఈ ప్రాంతంలో యీ సమ్మెవల్ల పోను టెలిగ్రాఫ్ టెలిఫోన్ సర్వీసులు పూర్తగా స్తంభించిపోయినవి

పోస్టు టెలిగ్రాఫ్ కార్యాలయాలు టెలిఫోన్ ఎక్స్‌ఛేంజీలలో సిబ్బంది పనిమానివేసి ఐదుగురు ప్రదర్శనలు జరుపుతున్నారు ఈ కార్యాలయాలలో ఏ మాత్రం పని జరుగడంలేదు. ఇప్పట్లో సమ్మె అంతమయ్యే అవకాశాలు కన్పించడం లేదు ఈ సమ్మె ఇంకా విస్తరించే అవకాశం ఉన్నది వివిధ కార్మిక సంఘాలవారు ఈ సమ్మెకు బలపరచున్నారు గత అదివారం దక్షిణఅస్సాంలోని కరీమ్‌గంజ్‌లో టెలిఫోన్ ఆపరేటరును టెలిఫోన్‌వాడకందారు ఒకరు చేయిచేసుకొనడంపై అసేపడగా ఈ సమ్మె మొదలయింది పోలీసులు ఆ వ్యక్తిని అరెస్టుచేయాలని సమ్మెదారులు కోరుతున్నారు.

పంచాంగం

శనివారం, ఫిబ్రవరి 6

స్వస్తిశ్రీ చాంద్రమాన సాధారణ నామ సంవత్సర మాఘ శుక్ల పాడ్యమి ఉదయం గం॥ 6-58 నిం॥ వరకు. తదుపరి ద్వాదశి మృగశిర ఉదయం గం॥ 9-51 నిం॥ వరకు. తర్వాత అశ్వి వర్జ్యం సాయంత్రం గం 6-46 నిం॥ నుండి గం. 8-28 నిం॥ వరకు.

దినమంతయు సర్వసాధారణమగు శుభము.

ఉదయము క్షౌరంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకూ, స్వీకృతులేవనీకూ, వ్యాపార సంబంధ విషయములకూ గృహ వసతియందు మార్పులకూ శుభముకాదు

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్వీకృతులేవనీకూ, విహారంగ సభలకూ శుభముకాదు

వ్యాపార రంగం:- వెండి బంగారములు, యుద్ధతదముగా నుండును. మూనెలు, మూనెగింజలు, వస్త్రి, జనవహార స్థాకులు, పీర్ల ధర ఉగ్గును.

ఆంధ్రభూమి

శనివారం, 6 ఫిబ్రవరి 1971

కార్యసాధనకు హానికరమైన ఉద్రేకాలు

బుద్ధిపూర్వకముగా మనకు ఘోరమైన అన్యాయంచేసి, వైషమ్య భావంతో ప్రవర్తిస్తున్న పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వ నియంతల వైఖరి నిరసించదగిదేగాని, ఢిల్లీలో ప్రదర్శనలకు తలపడిన విద్యార్థులు తమ ఆందోళనను తత్క్షణం విరమించడం అవసరం;- ఉద్రేకాలద్వారా సమస్యలు పరిష్కారం కావు;- వైషమ్యాలు యింకా పెరిగి ఉద్విగ్న పరిణామాలకు దారితీసే సమాదం ఉంది;- యిలాంటి సమయాలలో నిదానమైన ఆలోచన, "కీలెరిగి వాత" పెట్టే వైదేశిక విధానం, ఉపకరిస్తాయిగాని ఆగ్రహ ప్రదర్శనలు కావు;- కేంద్రప్రభుత్వం యింతవరకూ దృఢవైఖరి నవలంబించి పాక్ నియంతకు గుణపాఠం నేర్పడానికి ప్రయత్నిస్తున్నది.

జరిగిన అన్యాయానికి పరిహారమార్గాన్ని దౌత్యస్థాయిలో అన్వేషించాలి;. పాలసీ నిర్ణయాలు మన జాతి ఆత్మగౌరవానికి తగినట్లుగా ఉండాలన్నంతవరకూ దేశాభిమానులెవరికీ భిన్నాభిప్రాయాలుండనేరవు;- ఐతే, రాజ్యతంత్రాన్ని దక్షతతో నడిపించాలి;- విద్యార్థులు ఉద్రేకపడరాదు.

పాక్ నియంతలకు మనతో నెయ్యం అక్కరలేదు;- కయ్యం కావాలి;- మొదటినుండీ పాకిస్తాన్ పరిపాలకులందరూ అదే విధానాన్ని అనుసరిస్తున్నారు;- ద్వేషంనుండి ఆవిర్భవించిన పాకిస్తాన్ యింకా వెలుగు చూడలేకపోతున్నారు;- రెండు రాజ్యాలూ స్నేహంగా ఉండే. తమకే ఎక్కువ లాభదాయకమని తెలిసినా, దూరదృష్టితో వ్యవహరించడానికి ఐదులు, తాత్కాలిక ప్రయోజనాలకూ, అధికార దాహానికీ ఎక్కువ ప్రాముఖ్యమిస్తున్నారు;- సర్వదేశాలలోనూ, సర్వకాలలలోనూ, నియంతల లక్షణమదే;- తమను ప్రజలను మభ్యపెట్టి, అహరహమూ ద్వేషాన్ని రెచ్చగొడుతూంటారు.

మన పరిపాలకులు మొదటినుండీ "నేల విడిచి సాము" చేసిన రీతిగా నిష్ఫల-ఔదార్యాన్నీ, హానికర సహనాన్నీ, ప్రదర్శిస్తూ వచ్చారు;- దేశప్రజలను నిరర్థక త్యాగానికి గురిచేశారు.

ఐతే, ఇవాళ విచిత్ర పరిణామ దశలో ఉన్నాముగనుక, కేంద్ర విధానాలలో మార్పు రాకతప్పదు;- ఆ సంగతి పాలకులు కొంచెం గ్రహించారు;- అంతరంగంలో యిష్టం ఉన్నా లేకపోయినా, దృఢతరవైఖరి అవలంబించక తీరదు.

పాక్ నియంతలు సైతం, అంతకుపూర్వం ఎన్నిడూలేని కొత్త పరిణామాలను ఎదుర్కొంటున్నారు;- అక్కడ యిటీవల జరిగిన సార్వత్రిక- ఎన్నికలు పాక్ ప్రెసిడెంటు యాహ్యాఖాన్ గారికి "గొంతుకలో వచ్చి వెలక్కాయవలె" తయారై వేధిస్తున్నాయి;- ఇక్కడ మన కేంద్ర పరిపాలకులు అర్థాంతర- ఎన్నికలను ఎదుర్కొంటున్నారు;- ఉభయులకూ యిది పరీక్ష సమయం;- ఇలాంటి వేళ, "విమానం అపహరణ సంఘటన "దైవికముగా" వచ్చి పడిందో, "ఐనాయింపు" ఫలితమో, తెలియదుగాని, అక్కడా యిక్కడా పరిపాలకులు యిరుకులోపడ్డారు.

కయ్యానికి కాలుదువ్వి, పరిస్థితిని విషమింపచేసి, తన నియంతృత్వాన్ని మరి కొంతకాలం కొనసాగించడానికి ప్రెసిడెంట్ యాహ్యాఖాన్‌గమక ప్రయత్నిస్తే, జుల్ఫికర్ అలీ భుట్టో సంగతి చెప్పలేముగాని, తూర్పు పాకిస్తాన్ ప్రజానాయకుడు శ్రీ ముజిబుర్ రహమాన్ మాత్రం భీషణంగా, ప్రతిఘటిస్తారు;- అక్కడ శ్రీ రహమాన్‌గారికి మొన్నటి ఎన్నికలలో అఖండ విజయం లభించింది;- తూర్పు పాకిస్తాన్ ప్రజలు యాహ్యాఖాన్ నియంతృత్వాన్ని అంతమొందించడానికి కృతనిశ్చయులైనారు;- వాళ్లకు మన దేశంపట్ల ద్వేషం ఎంతవరకూ ఉందోగాని, యాహ్యాఖాన్‌గారిని మాత్రం నిండుగా ద్వేషిస్తున్నారు;— పశ్చిమ పాకిస్తాన్, తూర్పు పాకిస్తాన్ విభాగాలు రెండింటినీ పరిపాలించడానికి అవసరమైన మెజారిటీ అవామీ లీగ్‌కు లభించింది;- రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటుచేసి, కొత్త రాజ్యాంగాన్ని తయారు చేయిస్తాననీ, రాజ్యాంగం తయారైన వెంటనే అధికారాన్ని ప్రజాప్రతినిధులకు అప్పగిస్తాననీ జనరల్ యాహ్యాఖాన్ హామీ యిచ్చారు;- దొరికిన అవకాశాన్ని శ్రీ ముజిబుర్ రహమాన్ వదులుకోవడం అసంభవం;- ఆయనకు మన దేశంపట్ల ప్రగాఢాభిమానం ఉందని యిక్కడ మన రాజకీయ నాయకులు పదేపదే ఢంకా బజాయిస్తున్నారు.

ఒక్కటి మాత్రం నిజం: శత్రుచర్యలను కొనసాగించాలనే ఉద్దేశం ఆయనకు లేదు;- వివాదాలను సంప్రదింపులద్వారా ఏదో విధంగా పరిష్కరించుకుని, కలహాలు లేకుండా ఉభయదేశాలూ సహజీవనం చేయాలని ఆయన అభిమతం;- కాశ్మీర్ విషయంలో తూర్పు పాకిస్తాన్‌వారికి.— ఇంతకాలం తరవాత- ప్రత్యేకాసక్తి నన్నగిలింది;- కాశ్మీర్‌కోసం మన దేశంతో అహరహమూ సంఘర్షించడం అనవసరమనే సత్యాన్ని గ్రహించారు.

పోతే, జుల్ఫికర్ అలీ భుట్టో మాత్రం మన దేశంపట్ల ద్వేషాన్నీ, శత్రుభావాన్నీ, విడనాడలేదు;— కాని, ప్రస్తుత సమయంలో కాశ్మీర్ రక్షణకంటె, అధికారాన్ని చేజిక్కించుకోవడం ఆయన ఏకైక ధ్యేయం;- అంచేత, మాటలలో మన దేశాన్ని విమర్శించినా, రెండు దేశాలు సంఘర్షించే పరిస్థితులను కల్పించాలనే యాహ్యాఖాన్ వ్యూహాన్ని సమర్థించే అవకాశం లేదు.

మన కేంద్ర ప్రభుత్వం గట్టి వైఖరి నవలంబించింది;- మన గగనతలం మీదుగా పాకిస్తాన్ విమానాల ప్రయాణాలన్నింటినీ నిషేధించింది;- మొన్నటి ఘాతుకకృత్యానికి నష్టపరిహారాన్ని చెల్లించడమేగాక, ముమ్ముందు యిలాంటి కుట్రలకు స్వస్తి చెప్పడానికి పాకిస్తాన్ అంగీకరించేవరకూ నిషేధాన్ని ఉపసంహరించే ప్రసక్తిలేదని స్పష్టం చేసింది.

నష్టపరిహారాన్ని పాకిస్తాన్ చెల్లిస్తుందనే భ్రాంతి ఎవ్వరికీలేదు;- కాని, పాకిస్తాన్ దుశ్చర్యలను యింక సహించబోమని అంతర్జాతీయ రంగంలో అందరికీ తెలియచెయ్యాలి;- అదొక ధ్యేయం;- మన దేశంలో ప్రజల ఆగ్రహాన్ని శాంతింపచేసే హామీని పాకిస్తాన్ నుండి రాబట్టాలి;- అది రెండవ ధ్యేయం.

ఏది ఏమైనా, ప్రదర్శనలను దేశంలో విరమించడం అవసరం;- అక్కడ ఇస్లామాబాద్‌లో మన దౌత్యకార్యాలయం ఉంది:- మన వారి భద్రతగురించి ఆలోచించాలి;- కార్యసాధన ముఖ్యం;- ఘట్టం విషమదశలో ఉన్నవేళ అడుగులు పదిలముగావేసి, లక్ష్యాలను సాధించాలి.

రాష్ట్రంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు

హైదరాబాద్, ఫిబ్రవరి 5

1970-71వ విద్యా సంవత్సరంలో రాష్ట్రీ స్కాలర్‌షిప్పులు మంజూరు చేయడానికి తెలంగాణా ప్రాంతంలోని విద్యా సంస్థలలో పోస్టుమెట్రిక్ ప్రిమెట్రిక్ కోర్సులలో చదువుతున్న దిగువ తెల్పిన వర్గాలకు చెందిన విద్యార్థుల నుండి నిర్దేశిత రాష్ట్రీ స్కాలర్‌షిప్పు ఫారములో దరఖాస్తులు కోరబడుతున్నవి

తల్లిదండ్రులు లేక సంరక్షకుల వార్షిక ఆదాయం 8,600లు అంతకు తక్కువగా ఉన్న షెడ్యూలు కులాలు, క్రైస్తవులుగా మారిన హరిజనవిద్యార్థులు, తల్లిదండ్రులు లేక సంరక్షకుల వార్షిక ఆదాయం 15 వందల రూపాయలు అంతకు తక్కువగా ఉన్న ఆర్థికంగా వెనుకబడిన కులాల విద్యార్థులు, వార్షిక ఆదాయం 15 వందల రూపాయలు అంతకు తక్కువగా ఉన్న కంటోన్మెంటు బోర్డు మినహా రాష్ట్రీ ప్రభుత్వ ఉద్యోగులు, లేక స్థానిక సంస్థల ఉద్యోగులు లేక పింఛనుదారులకు చెందిన విద్యార్థులు

తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలకు సంబంధించిన వెనుకబడిన తరగతుల జాబితాకు చెంది ప్రకటనను విడివిడిగా జారీచేయడం జరుగుతున్నది.

పోస్టుమెట్రిక్, ప్రిమెట్రిక్ కోర్సులకు సంబంధించిన రాష్ట్రీ రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్. సెపరేట్ నాన్‌రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్పుల పంజూరీ నిమిత్తం నిర్దిష్ట దరఖాస్తు ఫారాలను హైదరాబాద్, హిమాయత్‌నగర్‌లోని సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరుకు పంపాలి

1వ స్కాలర్‌షిప్ ఫారమను షెడ్యూలు కులాలు, మతంమార్చడిచేసిన హరిజనులు, ఇ బి. సి తదితరులు రాష్ట్రీ స్కాలర్‌షిప్పులనిమిత్తం ఉపయోగించాలి. ముద్రిత స్కాలర్‌షిప్ ఫారాలను జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి నుండి గానీ, సంబంధిత విద్యాసంస్థ నుండి గానీ పొందవచ్చు పైపుచేసిన సైక్లోస్టయిల్ చేసిన లేక చేతితో వ్రాసిన దరఖాస్తులనుకూడా స్వీకరించడం జరుగుతుంది 1వ నెంబరు దరఖాస్తు ఫారాలు లభించని పక్షంలో షెడ్యూలు కులాలు, మతంమార్చడిచేసిన హరిజన విద్యార్థులు తమ కులాల నర్టిఫికెట్టు మతం మార్చడినర్టిఫికెట్టు జతచేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి

తగిన విధంగా దరఖాస్తులను పూర్తి చేసిన తర్వాత విద్యార్థులు తమ దరఖాస్తులను సంబంధిత విద్యాసంస్థ అధినేతకు పంపాలి వారు దిగువ తెల్పిన విద్యార్థి దరఖాస్తులను ప్రత్యేక లేఖలద్వారా సాంఘిక సంక్షేమ శాఖాధికారికి పంపాలి.

1970-71 సంవత్సరం రాష్ట్రీ స్కాలర్‌షిప్పులకు చెందిన దరఖాస్తులను సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరు కార్యాలయానికి పంపాల్సిన ఆఖరుతేదీ 1971 ఫిబ్రవరి 28వ తేదీ, లేదా సంబంధిత విద్యాసంస్థలో విద్యార్థి చేర్చుకొబడిన 15 రోజులలో పంపాలి. నిర్దేశిత గడువు తర్వాత అంటే దరఖాస్తులను స్వీకరించరు. విద్యాసంస్థలు తెరుచుబడిన వెంటనే నిర్దిష్ట ఫారాలలో విద్యాసంస్థల అధినేతలు పునరుద్ధరణ ప్రతిపాదనలను పంపాలి. సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరు నుండి గానీ, సంబంధిత జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి నుండిగానీ యీ ఫారాలను పొందవచ్చును.

ఈదుల్‌గట్టెపల్లి పంచాయతీభవనానికి శంకుస్థాపన

కరీంనగర్, ఫిబ్రవరి 5

కరీంనగర్‌నమితిలోని ఈదుల్ గట్టెపల్లిలో గ్రామ పంచాయతీ భవనానికి శాశ్వతాలిక అధ్యక్షుడు శ్రీ ఇ గోపాలరావు ఇటీవల శంకుస్థాపనచేశారు

ఈ భవనానికి 6500 రూపాయలు వ్యయం అగునని అంచనా వేసారు.

జిల్లా సంక్షేమ శాఖాధికారి శ్రీ వారాయణరెడ్డి. సమితి విస్తరణాధికారి శ్రీ సత్యనారాయణరాజు తదితరులు ప్రసంగించారు.

సర్పంచు శ్రీ పుల్లయ్య వందన సమర్పణ చేశారు.

కిర్కీ కర్మాగారం ప్రమాదంలో 200 మందికి గాయాలు

పూనా, ఫిబ్రవరి 5 (యు ఎన్ ఐ)

కిర్కీలోని ప్రేలుడు పదార్థాల ఫ్యాక్టరీలో నిన్న జరిగిన ప్రేలుడుప్రమాదంలో చనిపోయినవారు ఒకరేనని 200 మందికి గాయాలు తగిలాయని నేడు అధికారికంగా ధృవీకరించారు గాయపడినవారిలో 150 మందిని ఆస్పత్రిలో చికిత్సనిమిత్తం చేర్చారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నది

నిజామాబాద్ నుండి సమితి అభ్యర్థికి నారాయణ రెడ్డి మద్దతు

హైదరాబాద్, ఫిబ్రవరి 5

రద్దయిన లోకసభ సభ్యుడు, ప్రత్యేక తెలంగాణవాది ఎం నారాయణరెడ్డి నిజామాబాద్ నుండి ప్రజాసమితి లోకసభకు పిలువుతున్న అభ్యర్థి కె. అనంతరెడ్డికి అనుకూలంగా పోటీనుండి విరమించుకొన నిర్ణయించినట్టు ప్రజాసమితి ప్రధానకార్యదర్శి జి. రాజారామ్ తెలియచేస్తున్నారు

చంద్ర మండలానికి అపోలో చేరిక

(1వ పేజీ తరువాయి)

గంటలకు అంటారిస్‌ను కమాండ్ నౌక నుండివేరుచేసారు. చంద్రుని 12వకక్ష్యలో అపోలో-14 తిరుగుతుండగా ప్రధాననౌక "కిట్టిహాక్" నుండి షెపర్డు మిచ్చెల్ ఐయ దిగి వచ్చారు

40 గంటలు రూసా కిట్టిహాక్‌కు దూరంగా ఒంటరిగా ఉండడం ప్రారంభించారు షెపర్డు, మిచ్చేలు అంటారిస్ తనతో చేసారు. ఆ తర్వాత మీరు కదులుతున్నారు. ఒక అని రూసా అంటూ ఉండగానే రెండు వ్యోమ నౌకలు విడిపడినవి "మీరు నిజంగా పరిశీలనకు వెళ్తున్నారు". నేను నౌకను నుండి వెనుకకు పోతున్నాను"అని రూసా అన్నారు.

షెపర్డు మిచ్చెల్ అంటారిస్‌లో ప్రవేశించేగానే మొదట కలెక్టర్ పెట్టెను తెరిచారు ఇప్పుడు బాగా పనిచేస్తున్నదని మిషన్ కంట్రోలు తెలియజేసినది. ఆ తర్వాత వారు నౌకను దించడం ప్రారంభించారు.

హర్షధ్వానాలు

అనుకొన్న వేళకు, అనుకొన్నచోట మూడవసాహసానవుడు చంద్రోపరితలంపై కాలూనడం ఇక్కడి ప్రధాన కంట్రోలు గదిలో తిలకించినవెంటనే పలువురు హర్షధ్వానాలు చేసారు.

"భర్త చంద్రుని చూడడానికి పైకి వెళ్తున్నారంటే కొత్త వింతగా తోస్తుంది" అని శ్రీమతి షెపర్డు ఆమె స్నేహితురాండతో అన్నారు.

"ఆయన ఏదికావలనుకున్నారో అది చేస్తున్నారు. దీనిలో ఆయనకు తృప్తి ఉన్నది ఆయన మనోరథం ఈరోజదమే నాకు కావలసినది"అని శ్రీమతి మిచ్చెల్ అన్నారు

"ఆయనవెళ్ళాలనుకున్నారునేను వెళ్ళమని చెప్పాను అని శ్రీమతి రూసా అన్నారు. అయితే పంద్రయానం ఎంతో దూరంతో కూడినది కనుక నాకు వ్యక్తిగతంగా భయం కల్గింది" అని ఆమె అన్నారు

చంద్రోపరితలంపై వ్యోమనౌక దిగగానే ప్రస్తుతం మేము రడ్డిగిల ఏటవాలు ప్రదేశంలో ఉన్నాము అని మిచ్చెల్ కంట్రోలు రూమ్‌కు తెలియ జేసారు

అయితే 80 డిగ్రీల వరకు ఏటవాలుగా ఉన్న పరభాలేదని తిరిగి వ్యోమ నౌకపైకి ఎగరడానికి వీలుగా ఉంటుందని కంట్రోలురూమ్ తెలియజేసినది

మిచ్చెల్ షెపర్డ్ నిర్ణీత కార్యక్రమం ప్రకారం మనలుకొంటు నడువడానికి సిద్ధమవుతున్నారు

12నుండి ఆంధ్రలో చంద్ర రాజేశ్వరరావు పర్యటన

విజయవాడ, ఫిబ్రవరి 5 (పిటిఐ)

ఈ నెల 12వ తేదీనుండి భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు ఆంధ్రప్రదేశ్‌లోపదిరోజుల పాటు ఎన్నికలసందర్భంగా పర్యటించుతారు.

శ్రీ రాజేశ్వరరావు విజయవాడ, రాజమండ్రి, నెల్లూరు, కడప, కావలి గుంటూరు ఏలూరు, భద్రాచలం నల్లగొండ, సిద్దిపేటలలో ఎన్నికల సభలలో ప్రసంగించుతారు

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీకార్యదర్శి నీలం రాజశేఖర్‌రెడ్డి కూడా నెల్లూరు, విజయవాడ. సిద్దిపేట నల్లగొండ. కావలి పార్లమెంటరీ నియోజకవర్గాలలో ఈ నెల రెండవ మూడవ, వారాలలో పర్యటించుతారు.

రాజేంద్రనగర్‌లో పొచ్చెర రైతులకుశిక్షణ

ఆదిలాబాద్, ఫిబ్రవరి 5

ఆదిలాబాద్ సమితిలోని పొచ్చెర గ్రామానికి చెందిన ఇద్దరు వర్ధమాన రైతులు శ్రీయుతులు ఎ. నాగారెడ్డి అల్లూరి నాగారెడ్డి. హైదరాబాదులోని గ్రామసేవకుల శిక్షణకేంద్రంలో 12 రోజులపాటు శిక్షణ పొందుతారు.

వ్యవసాయ రంగంలో అవలంబిస్తున్న ఆధునిక పద్ధతుల గురించి, గ్రామీణ పునర్నిర్మాణ కృషిలో యువకులు పాత్ర గురించి శిక్షణ కాలంలో వారికి తెలియజేశారు

ఆదిలాబాదు పంచాయతీ సమితి తరఫున వారు రాజేంద్రనగర్‌లో శిక్షణ పొందారు.

జాతి వ్యతిరేకశక్తుల విజృంభణ

(1వ పేజీ తరువాయి)

కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎమ్.సాదిక్ హర్షం వ్యక్తంచేశారు

శ్రీరహమాన్ చేసిన ప్రకటన నిర్భీకంగానూ,ప్రశాంతంగానూ ఉందని పాకిస్తాన్ ప్రజల నిజమైన భావనలను ఆ ప్రకటన వ్యక్తం చేస్తున్నదని ఆయన ప్రశంసించారు.

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్య పద్ధతుల్యానికి అవకాశం లేకుండా చేయటానికై పాకిస్తాన్ ప్రభుత్వం పాకిస్తాన్ ప్రజలలో కాశ్మీర్ పేరుతో ఒక ఉన్మాదస్థితిని రెచ్చగొట్టాలని ప్రయత్నిస్తున్నదనే విషయాన్ని శ్రీ ముజిబుర్ రహమాన్ ధైర్యంగా ప్రజల దృష్టికితీసుకువచ్చారని శ్రీ సాదిక్ అన్నారు

సోంధి – న్యూఢిల్లీ

రద్దయిన లోకసభలో జననాయక సభ్యుడుగా ఉండిన శ్రీ ఎమ్ ఎల్ సోంధీ ఈ విషయంపై ఒక ప్రకటన చేస్తూ జమ్మూ కాశ్మీర్‌ను పాకిస్తాన్‌లో కలుపుకొనటానికై పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్న ఉద్యమంలో ఇది ప్రథమ ఘట్టం అని వ్యాఖ్యానించారు.

భారత దేశం ఇంతకాలం అనుసరిస్తున్న అనునయ విధానం సర్వథా అపాయమే పొందుతుందనీ భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు సంబంధించిన వ్యవహారాలలో జాతీయత చూపక తప్పదని శ్రీసోంధీ అన్నారు

విమానాన్ని దుండగులు పాకిస్తాన్‌కు మళ్ళించుకొని పోవటానికి కాశ్మీర్ ముఖ్యమంత్రి బాధ్యుడు అవుతాడని నిందిస్తూ ఈ పరిస్థితిని గూర్చి శ్రీ సాదిక్ కఠిన చర్యలు తీసుకోనగలగాలి లేకుంటేఆయన ముఖ్యమంత్రి పదవి నుండి తొలగిపోవాలి అన్నారు శ్రీ సోంధీ

శ్రీ సాదిక్ అనుసరిస్తున్న మెతక విధానంవల్లనే భారత వ్యతిరేక శక్తులు జమ్ము-కాశ్మీర్‌లోనికి మూక ఉమ్మడిగా ప్రవేశించగలిగారనీ, ఈ కారణంవల్లనే జమ్మూ-కాశ్మీరులోని సాయుధ బలాలు నిష్ప్రయోజనమైనాయనీ శ్రీ సోంధీ అన్నారు.

రాష్ట్రపతియే రక్షణ దళాల నాయకుడుగా ఉండి దేశ రక్షణకై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా జననాయక నాయకుల ప్రతినిధివర్గం ఒకటి రాష్ట్రపతిని నేడు కలుసుకుంటుందని కూడా ఆయన చెప్పారు

టాస్ వార్తా సంస్థ-మాస్కో

భారత విమానాన్ని లాహోర్‌లోప్రేల్చివేసిన సంఘటనను గూర్చిన వార్తలు మొదటిపారిగా నిన్న రష్యాలోని పత్రికలలో టాస్ వార్తా సంస్థ ద్వారా ప్రచురితమైనాయి.

భారత-పాకిస్తాన్‌ల స్నేహ సంబంధాలకు హీనత్వాన్ని ఆ పాలించేందుకూ ఇరు దేశాలలోని మతరహిత అభ్యుదయ శక్తులను విమర్శలకు గురి చేసేందుకూ తలపెట్టిన కుట్రగా ఈ సంఘటనపై వ్యాఖ్యానినూ భారత కమ్యూనిస్టుపార్టీ చేసిన ప్రకటన సారాంశాన్ని టాస్ వార్తా సంస్థ ద్వారా రష్యాలోని పత్రికలు ప్రకటించాయి

ఏ ఉద్దేశ్యంతో నైనప్పటికీ విమానాలను దుండగులు బలవంతంగా మళ్లించుకొని పోవటాన్ని సోవియట్ రష్యా ఇదివరలో విమర్శించిందనీ. పాలసీనా గెరిల్లాలు రాజకీయ పత్రికీయకు సాధనంగా ఈ విధానాన్ని అనుసరించినందుకు వారిని రష్యా మందలించిందనీ, ఇటీవల రెండు సార్లు జరిగిన విమానాలు మళ్లింపు ప్రయత్నంలో బాధ్యులయినవారికి రష్యా ప్రతిత్వం అత్యంత కఠినమైన శిక్షలను విధించిందనీ టాస్ వార్తా సంస్థ వెల్లడి చేసింది

భారత్-పాకిస్తాన్‌ల సత్సంబంధాలకు భంగం వాటిల్లకుండా జాగ్రత్త వహించాలనే కోరికతో లాహోర్‌లో భారత విమానాన్ని ప్రేల్చివేసిన సంఘటనను గూర్చి రష్యా పత్రికలకు వార్తలను అందజేయటంలోనూ, ఈ సంఘటనను విమర్శించటంలో టాస్ వార్తా సంస్థ జాగ్రత్త వహించింది.

స్వరణ్‌సింగ్ – న్యూఢిల్లీ

భారత విమానాన్ని లాహోర్‌లో ప్రేల్చివేసిన సంఘటనను గూర్చి భారత ప్రజలు తమ తమ భావాలను వ్యక్తం చేయటంలో భారతదేశపు మన్న సాంప్రదాయాలకు తగ్గట్లు ప్రశాంతంగా, మంచిగా వ్యవహరించారని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు భారత ప్రజలకు విజ్ఞప్తి చేశారు

భారత ప్రజానీకానికి ఈ సంఘటన విషయంలో కలుగుతున్న కోపోద్రేకాలను నేను అర్థం చేసుకోగలను కాని మనం హుందాగా వ్యవహరించటం వల్ల నవంబర్ దృష్టిలో మనవాదం బలపడటమేకాక పాకిస్తాన్ ప్రజలలో ఉన్నవారిలో కలవారి సమర్థన కూడా మనకు అందగాలిగుతుంది అని శ్రీ స్వరణ్‌సింగ్ ఒక ప్రకటనలో వివరించారు.

హనుమంతయ్య – బెంగుళూరు

ఈ సంబంధంగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కె హనుమంతయ్య ఒక ప్రకటనచేస్తూ పాకిస్తాన్ పాలకులు అనుసరిస్తున్న భారత వ్యతిరేక విధానానికి సంబంధించి ఇకముందు భారత ప్రభుత్వం కఠినమైన విధానాలను అనుసరించకతప్పదనీ, ఇంతకాలమూ భారత ప్రభుత్వం పాకిస్తాన్‌పై చూపుతున్న ఆదరణ ఇకముందు వారికి లభ్యం కాకూడదని అన్నారు

తూర్పు పాకిస్తాన్ ప్రజలు భారత వ్యతిరేకులు కారనీ, పశ్చిమ పాకిస్తాన్ నాయకులు మాత్రం భారత వ్యతిరేక భావాలను పాకిస్తానీయులలో కలుగజేయ ప్రయత్నిస్తున్నారనీ: వారు అనుసరిస్తున్న ప్రమాదకరమైన విధానాలవల్ల వారే పరితాపం చెందవలసి వస్తుందనీ అన్నారు.

కరన్‌సింగ్ – చండీగఢ్

భారత విమానాలను దుండగులు ఇక ముందు మళ్లించి తీసుకొనిపోయే అవకాశాలు లేకుండా చెయటానికై సాయుధ పోలీసులను విమానాలలో ఉంచే ఏర్పాటు చేస్తామని భారత పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కరన్ సింగ్ నేడిక్కడ చెప్పారు.

ఈ విషయంలో ముందు జాగ్రత్తలన్నీ తీసుకొనాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ, ఇక మీదట విమాన ప్రయాణం చేసే వారి సామగ్రిని సోదా చేయటం జరుగుతుందనీ ఏ విమాన ప్రయాణీకుడు చేతనించిమినహా ఇతర సామగ్రి దేనినీ తీసుకొనివెళ్లకుండా నిరాధించటం జరుగుతుందనీ ఆయన అన్నారు

ప్రస్తుత విమాన మార్గాలలో కొంత మార్పులు చేయటంజరుగవచ్చును గానీ. ఏ విమానసమర్థాన్నీ రద్దు చేయటం జరుగదని కూడా శ్రీ కరన్‌సింగ్ చెప్పారు.

విమానాలను మళ్లించుకొనిపోయిన దుండగుల కుటుంబాలపై భారత ప్రభుత్వం ఎట్టి ప్రతికీయాత్మక చర్యలు తీసుకొనదని ఆయన చెప్పారు.

విమానాన్ని మళ్లించుకొనిపోయిన ఇద్దరు వ్యక్తులలో ఒకడైన మహమ్మద్ బురేషి భారత సరిహద్దు రక్షణ దళంలో సబ్ ఇనస్పెక్టర్‌గా పని చేస్తున్నారా అని పత్రికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇవ్వ నిరాకరించారు.

రాయితీరేట్లపై వ్యవసాయ యంత్ర పరికరాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 5

అధికోత్పత్తిని సాధించడంలో రైతులకు సహాయపడేందుకు వీలుగా అద్దె ప్రాతిపదికపై పనిచేసే వ్యవసాయయంత్ర పరికరాలను సరఫరా చేయడంలో కొన్ని గ్రామాలను వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ ప్రకటించింది.

దున్నుటకు ఐదవేల దున్నుటకు గంటకు 29 రూపాయలు అద్దె చార్జీచేస్తారు ఐదవేలకు. సాధారణంగా విధి చే 50 శాతం అదనపు మొత్తాన్ని చార్జి చేయడం జరగదని విశాఖపట్నం కలెక్టరు ఒక ప్రకటనలో పేర్కొన్నారు రైతులలో విశ్వాసాన్ని కల్గించడానికి వీలుగా ఒక గ్రామంలో 4 ట్రాక్టర్లకు డిమాండు ఉన్న పక్షంలో అదనంగా ఒక ట్రాక్టరును సహాయంగా పంపడం జరుగుతుంది. ఎకరైనా రైతు రోజులో రెండువందల రూపాయలు చెలువచేసే 8 గంటలపాటు పనిచూపిన పక్షంలో అతను ఆదుంబావు శాతం రిబేటు పొందడానికి అర్హుడవుతాడు రైతులు నికరమైన ఖర్చు మొత్తాన్ని ముందుగా డిపాజిటు చేయవచ్చు లేదా మొదటిదశలో ఒక్క మొత్తాన్నంతా డిపాజిటు చేసి ఆ తర్వాత ఆదుంబావుశాతాన్ని తిరిగిపొందవచ్చు.

పైన పేర్కొన్న పొదుపుశాతాలకు తోడు ఒక గ్రామంలో ఐకేసారి రెండువందల గంటల క్షేత్రపని చూపిన ఎడల పని శాతం రిబేటు. అంతకు ఎక్కువ శాతం పనిచూపిన ఎడల 15 శాతం రిబేటును కూడా యివ్వాలని కార్పొరేషన్ నిర్ణయించింది.

అర్థాంతర ఎన్నికలు

(1వ పేజీ తరువాయి)

ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి బాలి రమణారావు నేడు నామినేషన్ దాఖలు చేసారు

నామినేషన్లు దాఖలుచేసిన అభ్యర్థులు:- విజయవాడ-శ్రీ ఎస్. రాజు (అధికార కాంగ్రెస్ డమీ) శ్రీ దండు కృష్ణమూర్తి (ఇండి) శ్రీ దానరి నాగభూషణం (మితవాద కమ్యూనిస్టు) శ్రీఅలానవరి రాజయ్య గుడివాడ-శ్రీ హెచ్ ఆర్. రామారావు. (స్వతంత్ర) శ్రీ హెచ్. నాగన్న (స్వతంత్ర) శ్రీ మాగంటి అంకినీడు (అధికార కాంగ్రెస్) శ్రీ డి జగపతిరావు (అధికార కాంగ్రెస్) మచిలీపట్నం - శ్రీ ఎమ్. వెంకటస్వామి (స్వతంత్ర) శ్రీ కె. వెంకటేశ్వరరావు (ఇండి) పి. గోపాల కృష్ణ రెడ్డి (ఇండి) రాచబత్తుల శ్రీగిరి మూర్తి (ఇండి) మెదక్ - పి. నర్సింహారెడ్డి (అధికార కాంగ్రెస్) శ్రీ జగన్నాథ రెడ్డి (అధికార కాంగ్రెస్ డమ్మీ) వరంగల్ ప్రజాసమితి అభ్యర్థి శ్రీ ఎస్. బి. గిరి; కాకినాడ జననాయకుడు శ్రీ ఎమ్. సంజీవరావు (అధికార కాంగ్రెస్) రాజమండ్రి- విధాన పరిషత్తు సభ్యుడు శ్రీ ఎస్ బి. సి. పట్టాభి రామారావు (అధికార కాంగ్రెస్) శ్రీ సుబ్బారావు (ఇండి) శ్రీ డి. ఎస్. రాజు (ప్రతిపక్ష కాంగ్రెసు) శ్రీ వి. ముత్యాలరావు (ఇండి).

పోలీసులతో ప్రదర్శకుల ఘర్షణ

(1వ పేజీ తరువాయి)

లను చెదరగొట్టటానికై సరిహద్దు రక్షణ దళంలోని వాలుగు విభాగాలను రప్పించారు.

రక్షణదళాలు రావటంతోనే ప్రదర్శకులు చెదరిపోవటం ప్రారంభమైంది. విక్టర్ షీ

ప్రైవేటు ఎయిడెడ్ కళాశాలల గ్రాంట్ల విడుదలకై విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 5

గత కొన్ని మాసాలుగా వేతనాలు చెల్లించనందువల్ల ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల అనుబంధ, ఎయిడెడ్, కళాశాల అధ్యాపకులు నిస్సహాయులైనారని ఎయిడెడ్ కళాశాలల పాలకుల ప్రతినిధులు నేడు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసారు

1970-71 విద్యాసంవత్సరం మూడు, నాలుగు కార్యదర్శులకు సంబంధించిన గ్రాంట్లను ప్రభుత్వం ఇంకా విడుదల చేయక పోవడానికి కారణాలు తెలియలేదనీ మేనేజిమెంటు కమిటీలు వేతనాలు చెల్లించే స్థితిలో లేవని కళాశాలల మేనేజ్‌మెంటు ఏజెన్సీ ఒక ప్రతినిధివర్గం నిన్న ముఖ్యమంత్రిని ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు

నాల్గవ క్వార్టరు సగం పూర్తికావచ్చినా ఇంకా గ్రాంటులు విడుదల చేయనందు ఎల్ల అధ్యాపకులు ఆందోళనచెందుతున్నారని వారు పేర్కొన్నారు

ఈ ప్రతినిధివర్గానికి శాసన సభ్యుడు శ్రీ ఎమ్ ఆర్ అప్పారావు నాయకత్వం వహించారు,

ఈ విషయాలను సానుభూతితో పరిశీలించగలనని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు.

రంగా తయ్యబ్జీ ప్రభృతులు నామినేషన్లు దాఖలు

హైదరాబాద్ ఫిబ్రవరి 5 (యు ఎన్ ఐ)

స్వతంత్రపార్టీ నాయకుడు ఆచార్య ఎన్. జి రంగా, జపాన్‌లో భారత మాజీ రాయబారి డాక్టర్ బద్రుద్దీన్ తయ్యబ్జీ నహా సుమారు పన్నెండుమంది అభ్యర్థులు లోక్ సభ అర్థాంతర ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ నుండి నిన్న నామినేషన్లు దాఖలు చేసారు

ఆచార్యరంగా శ్రీ కాకుళం నియోజక వర్గంనుంజి తిరిగి పోటీచేస్తున్నారు డాక్టర్ బద్రుద్దీన్ తయ్యబ్జీ హైదరాబాద్ నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా, అధికార కాంగ్రెస్, ఇత్తేహాదుల్ ముస్లిమీన్ పార్టీల మద్దతుతో పోటీ చేస్తున్నారు

రాష్ట్రంలో నిన్న నామినేషన్లు దాఖలు చేసిన వారిలో రద్దయిన లోక్ సభ సభ్యులు [illegible] ఇతరులు సిలుగురు ఈ క్రింద పేర్కొన్న నియోజక వర్గాలలో పోటీ చేస్తున్నారు.

1, శ్రీ తెన్నేటి విశ్వనాథం (ఇండి) విశాఖపట్నం, 2 శ్రీ వి నరసింహారావు దొర (స్వ) పార్వతీపురం, 3, శ్రీ జి వెంకటస్వామి (తెలంగాణా ప్రజాసమితి), సిద్దిపేట 4. శ్రీ బాకర్ అలీమీర్జా (ఇండి) సికింద్రాబాద్

రద్దయిన లోక్‌సభ సభ్యురాలు శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ ఖమ్మం నియోజక వర్గం నుండి తిరిగి పోటి చెస్తున్నారు ఆమె మంగళవారం నాడు నామినేషన్ దాఖలు చేసారు

శాసన సభ్యుడు శ్రీ ఎం ఎం హాషిమ్ (తెలంగాణా ప్రజాసమితి) సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి నేడు నామినేషన్ పత్రాలు దాఖలు చేసారు

హైదరాబాద్ నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ షా అలీ నామినేషన్ వేశారు

ఇతర కేంద్రాలలో ఈ క్రింది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయానికి సమాచారం అందినది.

గుంటూరు- శ్రీ జి. లక్ష్మీనారాయణ (ఇండి) శ్రీ కాకుళం-శ్రీ బి రాజగోపాల రావు (అధికార-కాం) శ్రీ బి నారాయణ మూర్తి (ఇండి), కడప-శ్రీ బాలిరెడ్డిలింగాల మచిలీపట్నం- శ్రీ కె ప్రసాదరావు, కర్నూలు- శ్రీ జి వీరభద్రగౌడ్ గుడివాడ శ్రీ ఎం. సుబ్బారావు.

నక్సలైట్ నాయకులకు మరణ శిక్షలరద్దుకై కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 5 (యుఎన్ఐ)

నక్సలైట్ నాయకుడు శ్రీనాగభూషణం పట్నాయక్ మరొక ఐదుగురిపై విధించిన మరణ శిక్షలను తగ్గించాలని రాష్ట్రపతి వి వి గిరికి రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం నేడు విజ్ఞప్తి చేసింది

ఈ సందర్భంగా ఒక ప్రకటనచేస్తూ మరణశిక్షకు గురైన ఈ వ్యక్తులు సామాన్య నేరస్థులు కారనీ, రాజకీయ ప్రేరణతో నక్సలైట్ల తమ కార్యకలాపాలు సాగించారని పోలీసులు దళులు పరచిన కేసులబట్టి తెలియజేస్తున్నాయనీ ఈ నక్సలైట్ నాయకులు కోరులో తమ వాదన వాదించటానికి న్యాయవాదులను నియోగించటాన్ని నిరాకరించారని వీరిపై మరణ శిక్షలు అమలుచేయటం విషాద సంఘటనయే అవుతుందనీ కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం తెలియజేసింది వీరికి విధించిన మరణ శిక్షలను తగ్గించేందుకై రాష్ట్రపతిని కోరవలసినదిగా ప్రజాస్వామ్య వాదులన్నింటికీ ఈ కార్యవర్గం నేడు విజ్ఞప్తి చేసింది.

పాకిస్తాన్ హైకమిషన్ సిబ్బంది రక్షణకు భారత ప్రభుత్వం హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 (పి టి ఐ)

పాకిస్తాన్ హైకమిషన్ సిబ్బందికి పూర్తి భద్రతను ఇవ్వడానికి అవసరమైన చర్యలను తీసుకున్నామని భారత ప్రభుత్వం నిన్న పాకిస్తాన్ హైకమిషనర్‌కు హామీ ఇచ్చింది

పాకిస్తాన్ హైకమిషన్ సిబ్బందికి రక్షణ ఇవ్వడానికి 800 పోలీసులను నియోగించారని వెలువరిని అరన్ను చేశారని విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి ఎస్ కె జస్రోట్రియా పాకిస్తాన్ హైకమిషనర్ సజ్జాద్ హైదర్‌కు తెలిపారు

మలక్‌పేట జవహర్ యువజన సంఘం ఎన్నికలు

హైదరాబాద్ ఫిబ్రవరి 5

మలక్‌పేట ఉస్మాన్‌నగర్ జవహర్ యువజన సంఘం కార్యవర్గం ఎన్నికలు శ్రీ జి నర్సింహ అధ్యక్షతన ఇటీవల జరిగాయి

నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైనారు అధ్యక్షుడు శ్రీ ఏ అలగ్జాండర్ ఉపాధ్యక్షులు: శ్రీ ఎస్. రామచెందర్ ప్రధానకార్యదర్శి, శ్రీ నాగరాజ్ ఆర్ దీక్షిత్, సంయుక్త కార్యదర్శి, కె రాములు, సాంస్కృతిక క్రీడా కార్యదర్శి, శ్రీ ఆర్ జగన్నాథం కోశాధికారి: శ్రీ ఇ శివలింగం

కర్నూలులో ప్రభుత్వ ఉద్యోగుల కోర్కెల దినం

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, ఫిబ్రవరి 5

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు నిన్న ఇక్కడ "కోరికల దినం" జరుపుకున్నారు

నేడు ఉద్యోగులు బ్యాడ్జీలు ధరించి కార్యాలయాలకు హాజరైనారు. ఫిర్యాత సాయంకాలం ఎన్ జి ఓ. ల సంఘపు కార్యాలయంముందు జరిగిన సమావేశానికి అందరు హాజరైనారు.

మామిడాలపల్లిలో హరిజన దినోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూరాబాద్ ఫిబ్రవరి 5

వీమదేవరపల్లిసమితి మామిడాలపల్లిలో ఇటీవల హరిజన దినోత్సవం జరిగినది

ఇంటి అలంకరణ దస్పులవాయిద్యం ఆరోగ్యవంతమైన శిశువుల, ఇతర ఆటల పోటీలు జరిగాయి

హరిజనవాడలో పచ్చనూరు గ్రామ సర్పంచ్ శ్రీరామకారెడ్డి అధ్యక్షతనసమావేశం జరిగింది బ్లాకు అభివృద్ధిఅధికారి శ్రీజి వెంకటరెడ్డి హరిజనులకుప్రభుత్వం కల్పించిన సౌకర్యములగురించి ఉపన్యసించారు

శ్రీమాధవరెడ్డి సర్పంచ్ శ్రీ ఆదిరెడ్డి మొదలైనవారు హరిజనులకు విద్య వారి అభివృద్ధి గురించి ప్రసంగించారు. శ్రీ జి వెంకటరెడ్డి పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు. శ్రీఎస్ శంకరయ్య వందన సమర్పణ చేసారు

జనగామ గుమస్తా సంఘం నూతన కార్యవర్గం

జనగామ, ఫిబ్రవరి 5

జనగామ గుమస్తా సంఘం నూతన కార్యవర్గ సభ్యులుగా ఈక్రిందివారు ఎన్నికైనారు.

శ్రీయుతులు సముద్రాల వెంకటరామయ్య (అధ్యక్షుడు) దాసి యాదగిరి (ఉపాధ్యక్షుడు) కొమ్మారాములు (ప్రధాన కార్యదర్శి) కందుకూరి కృష్ణమూర్తి (సంయుక్తకార్యదర్శి) రాయికంటిసిద్ధయ్య (సహాయ కార్యదర్శి) కాటమైనరామస్వామి (కోశాధికారి)

ఆమనగల్లు ఉపాధ్యాయ సంఘ కార్యదర్శిగా జి. రాములు ఎన్నిక

ఆమనగల్లు, ఫిబ్రవరి 5

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, ఆమనగల్లు శాఖ కార్యదర్శిగా శ్రీ జి. రాములు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఈ సందర్భంగా ఏర్పాటయిన కార్యవర సమావేశానికి సంఘాధ్యక్షుడు శ్రీ జి పర్వతిరెడ్డి అధ్యక్షత వహించారు

సంయుక్త కార్యదర్శి శ్రీ బ్రహ్మానందం వందన సమర్పణ చేసారు.

భారత విమానం ప్రేల్చివేతపై నరేంద్రజీ విమర్శ

హైదరాబాద్ ఫిబ్రవరి 5

ఆర్యసమాజ్ నాయకుడు పండిత నరేంద్రజీ లాహోర్‌లో భారత విమానాన్ని పేల్చి వేయడాన్ని తీవ్రంగా ఖండించారు భారత ప్రభుత్వం పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను తెగ దెంపు చేసుకోవాలని ఆయన కోరారు, ఒక పత్రికా ప్రకటనలో నరేంద్రజీ భారత ప్రభుత్వం ఈ సమస్యను భద్రత సంఘానికి నివేదించాలని కోరారు లాహోర్‌కు భారత విమానాన్ని బలవంతంగా మళ్లించి పేల్చివేయడం పథకం ప్రకారం చేసిన పని అని దీనివల్ల కాశ్మీర్ హైజాక్ ఘటనతో పాకిస్తాన్‌కు సంబంధం ఉన్నదని స్పష్టమవుతున్నదని పండిత నరేంద్రజీ సూచించారు

ఎస్. ఎస్. సి. పరీక్షల తేదీ మార్పుకై విజ్ఞప్తి

సికింద్రాబాద్ ఫిబ్రవరి 5

సిలబస్ పూర్తి కానందువల్ల పరీక్షల కోసం విద్యార్థులు తయారయ్యేందుకు వ్యవధి లేనందువలను ఎస్ ఎస్ సి పరీక్షలను మరొక నెలరోజులు వాయిదా వేయాలని సికింద్రాబాద్ హైస్కూలు విద్యార్థులు విజ్ఞప్తి చేసారు

ఏడవతరగతి పబ్లిక్ పరీక్షలు శుద్ధ దండగ అనీ అందుకైకాలం శ్రమవృథా అవుతున్నదని విద్యార్థులు అభిప్రాయపడ్డారు.

తెలంగాణా ప్రాంతంలో అనేక మంది పేదరికంతో బాధపడే వారున్నారని అల్లి కుటుంబాలకు చెందిన వారు పగలు పని చేసి సాయంకాలం చదువుకునేందుకు వీలుగా జూనియర్ కాలేజీలో కూడా రాత్రితరగతులు నిర్వహించాలని కోరారు

ఈకోరికలుగల మెమొరాండాన్ని విద్యాశాఖ మంత్రికి, రాష్ట్ర విద్యాశాఖ అధికారికి సమర్పించవలసినదిగా ఈ సమావేశం విద్యార్థి నాయకుడు శ్రీ టి డి. గౌరీ శంకర్‌ను కోరినది

ఈ సమావేశానికి శ్రీ బి. అశోక్ కుమార్ అధ్యక్షత వహించారు

నల్లగొండలో ఉద్యోగ అవకాశాల పరిశీలక సంఘం సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

నూర్యాపేట, ఫిబ్రవరి 5

నల్లగొండజిల్లా ఉద్యోగఅవకాశాల పరిశీలక సంఘ సమావేశం ఇటీవల నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎంప్లాయిమెంటు అధికారి పరిశీలక సంఘం కార్యదర్శి శ్రీ అలీఅస్టర్ అధ్యక్షతన జరిగింది.

గత ఏడాది జూన్ నుండి డిసెంబరు వరకు జిల్లా ఎంప్లాయిమెంటు కార్యాలయం చేసిన పనిని ఇందులో సమీక్షించారు.

విద్యుచ్ఛక్తి శాఖ డివిజనల్ ఇంజనీరు, నూర్యాపేటలోని రోడ్స్ అండ్ బిల్డింగ్స్, జాతీయ రహదారుల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తపువిభాగాలలో ఖాళీలను నల్లగొండలోని ఎంప్లాయిమెంటు ఎక్చేంజికి తెలపకుండా నర్తి చేసినట్లు పరిశీలక సంఘం సభ్యుడు శ్రీ ఎ రంగయ్య సమావేశంలో తెలియ జేసారు

ఈ విషయమై ఆ అధికారుల వ్యాఖ్యానాలను తెలుసుకొని వచ్చే సమావేశంలో చర్చించాలని నిర్ణయించారు

పెంబర్తిలో పరికరాల కేంద్రానికి శంకుస్థాపన

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, ఫిబ్రవరి 5

జనగామ సమితిలోని పెంబర్తి గ్రామంలో పరికరాల కేంద్రానికి హైదరాబాద్‌లోని రాష్ట్ర ప్రభుత్వ హస్తకళల విక్రయశాల సభ్యురాలు శ్రీమతి నందిత సేన్ ఇటీవల శంకుస్థాపన చేసారు

విశ్వకర్మ ఇత్తడి, రాగి వెండి పరిశ్రమల సహకార సంఘం ఉపయోగార్థమై ఈ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది

సమితి అధ్యక్షుడు శ్రీ శ్రీరామరెడ్డి అధ్యక్షత వహించారు

ఈ సంఘం 1957 లో ప్రారంభమై త్వరితగతిని అభివృద్ధిని సాధించినదని అనతి కాలంలోనే విదేశ మార్కెట్‌ను ఆకర్షించినది సంఘాధ్యక్షుడు చెప్పారు

శ్రీ జి రాములింగం తదితరులు ప్రసంగించారు.

హైదరాబాద్‌లోని పరిపాలనా సిబ్బంది శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వి సేన్ తదితరులు హాజరయ్యారు

పరంగల్ జిల్లా ఆటల పోటీల బహుమతి ప్రదానోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, ఫిబ్రవరి 5

వరంగల్ జిల్లా క్రీడోత్సవాలు ముగిసాయి ఇటీవల ఇక్కడ ఏర్పాటయిన బహుమతి ప్రదానోత్సవ సభకు జిల్లా కలెక్టర్ సతీమణి శ్రీమతి లక్ష్మీవేణు గోపాల్ అధ్యక్షత వహించారు.

జిల్లాకలెక్టర్ జిల్లా క్రీడామండలి అధ్యక్షుడు శ్రీ కె ఆర్. వేణుగోపాల్ అతిథులకు స్వాగతం చెప్పారు

జిల్లా పోలీసు అధికారి సతీమణి శ్రీమతి దుర్గా శ్రీరాంకుమార్, విజేతలకు బహుమతి ప్రదానం చేసారు

శ్రీ విష్ణుమూర్తి వందన సమర్పణ చేసారు.

రాష్ట్రంలో పోలీసులకు ప్రమాద భీమా పథకం

ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు మంత్రి వెల్లడి

వరంగల్, ఫిబ్రవరి 5 (యు ఎన్ ఐ)

పశ్చిమబెంగాల్‌లో మాదిరిగా రాష్ట్రంలోని పోలీసుసిబ్బందికి కూడా ప్రమాదాలకు సంబంధించిన భీమాధనాన్ని అందజేయాలని రాష్ట్రప్రభుత్వం యోచిస్తున్నదని రాష్ట్ర హోంమంత్రి శ్రీ జె వెంగళరావు అన్నారు

ఘనాపురంలో పోలీస్ సేవలు సూతన భవనాన్ని ఆవిష్కరించిన 10 లక్షల పెట్టుబడితో రాష్ట్రపోలీసుల గృహనిర్మాణ సంస్థ ఏర్పాటు ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుంటున్నదని శ్రీ వెంగళరావు చెప్పుకొచ్చారు

జీవితబీమా పథకం పోలీసుల గృహనిర్మాణసంస్థకు నాలుగు సంవత్సరాల పాటు సాలుకు కోటి రూపాయల చొప్పున ఇవ్వడాన్ని అందజేస్తుందని, ఈ నాలుగు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలోని పోలీసులందరికీ గృహాలు నిర్మించి ఇవ్వటం పూర్తి అవుతుందనీ ఆయన చెప్పారు

గడిచిన కొద్ది నెలలుగా వరంగల్ జిల్లాలో నక్సలైట్ కార్యకలాపాలు తీవ్రమౌతున్నాయనీ శ్రీ కాకుళం జిల్లాలో మాదిరిగా ఈక్కడకూడా నక్సలైటను తుదిముట్టిస్తామనీ శ్రీవెంగళరావుచెప్పారు

రాష్ట్రంలోని గిరిజనుల అభివృద్ధికి కేటాయించిన నిధులు కాక వారి సంక్షేమానికై రాష్ట్రప్రభుత్వం 2 కోట్ల 50 లక్షలు అదనంగా మంజూరు చేసిందని ఆయన చెప్పారు

193 మంది గిరిజనులకు 287 ఎకరాల భూమిని పంచిపెట్టటమే కాక 30 గ్రామాలకు 15 జతల ఎద్దులను కూడా శ్రీ వెంగళరావు వారికి సహాయంగా అందజేశారు

పోలీసు డిప్యూటి ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ గోపాలకృష్ణారెడ్డి ఈ సభకు అధ్యక్షత వహించారు పోలీసు సూపరింటెండెంటు శ్రీ శ్రీరామకుమార్ అతిథులకు స్వాగతం చెప్పారు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ బి జనార్దన్ రెడ్డి శాసన సభ్యుడు శ్రీ సంతోష్ చక్రవర్తి సభలో ప్రసంగించారు

నగరంలో హరిజన నివేశనస్థలాల పంపిణీకై విజ్ఞప్తి

హైదరాబాద్ ఫిబ్రవరి 5

నగరంలోని హరిజనులకు నివేశనస్థలాలు కోసం ఉస్మాన్‌సాగర్‌లోని భూమిని పంపిణీచేయాలని హరిజన కార్మికసంఘం కార్యదర్శి శ్రీ ఎల్. శంకర్‌రావు మున్సిపల్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని విజ్ఞప్తి చేసారు

ఈ నివేశన స్థలాల కొరకు రెండు సంవత్సరాల క్రితం హరిజనులు ప్రభుత్వానికి మెమొరాండం సమర్పించినట్లు ఆయన చెప్పారు

ఖమ్మంజిల్లాపబ్లిక్ హెల్త్ ఉద్యోగుల సంఘం

(ఆంధ్రభూమి విలేకరి,

కొత్తగూడెం, ఫిబ్రవరి 5

ఖమ్మం జిల్లా మునిసిపల్ పంచాయత్ పబ్లిక్ హెల్త్ వర్కర్ల సంఘం సర్వసభ్య సమావేశం యిటీవల ఖమ్మంపట్టణ మున్సిపలు లేబరుక్వార్టర్లు ఆవరణలో జరిగినది

నూతన సంవత్సరమునకు ఈ క్రింది కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనారు

అధ్యక్షులు యం ఏ హమీద్ ఉపాధ్యక్షులు కె. పిచ్చయ్య కె రాములు, ప్రధాన కార్యదర్శి బి సోమయ్య ముదిరాజు, సంయుక్త కార్యదర్శులు: యస్ ఎల్లయ్య, కరామత్ అలీ; కోశాధికారి జి పుల్లయ్య

ఒరిస్సా విధాన సభకు 110 అధికార కాంగ్రెసు అభ్యర్థుల జాబితా

కటక్, ఫిబ్రవరి 5

ఒరిస్సా విధానసభకు 140 సీట్లకుగాను 110 సీటుకు అధికార కాంగ్రెసు అభ్యర్థుల జాబితాను నాలుగు రోజులపాటు చర్చించిన అనంతరం ఒరిస్సా అధికార కాంగ్రెసు ఎన్నికల సంఘం నిన్న విడుదల చేసినది జాబితాలో రద్దయిన విధాన సభ సభ్యులు పది మందికి స్థానం కల్పించారు

మరో 29 సీట్ల జాబితా త్వరలోనే సిద్ధం కాగలదని జాబితాను విడుదలచేసిన ఆడ్‌హాక్ కమిటి కార్యదర్శులు శ్రీ శ్యామ సుందర్ మహాపాత్రా శ్రీ వల్లభ్ పాణిగ్రాహి ఎకటిందారు మాజీ ముఖ్యమంత్రి శ్రీ టి ఎస్ సింగ్‌దేవ్ పోటీచేయనున్న నియోజక వర్గంలో సిహో బోలంగీరు విధాన సభసీటు బోలంగీరు లోక్ సభసీట అభ్యర్థుల నిర్ణయాన్ని జిల్లా స్థాయిలో ఏర్పడబోయే ఐక్య సంఘటనకు వదిలివేశారు

ఉత్కళ కాంగ్రెసు నాయకుడు శ్రీ ఓజాపట్నాయక్ వ్యతిరేకంగా తుంబ నగర్‌లో అభ్యర్థిని పెటరాదని నిర్ణయించినట్లు వీరు పకటించారు

ఇటీవల అధికార కాంగ్రెసులో చేరిన మాజీజనతా గెసునాయకుడు శ్రీ బసమాలి పట్నాయక్ పూరి లోక్‌సభ నియోజకవర్గంలో సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ రబిరాయ్‌తో పోటీ చేస్తారు

నేడు జారీ అయిన జాబితాలో శ్రీ హరేకృష్ణమహతాబ్ పోటీచేసే నియోజక వర్గం పేరులేదు ఇంతవరకు 20 లోక్ స్థానాలలో 17 స్థానాలకు పార్టీ అభ్యర్థుల పేరు ప్రకటించారు

వంగర గ్రామంలో ఆటల పోటీలు

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూరాబాద్ ఫిబ్రవరి 5

వీమదేవరపల్లి సమితికి చెందిన వంగర గ్రామంలో యువజన మండలుల ఆటల పోటీలు ఇటీవల నాలుగు రోజులపాటు జరిగాయి పరిసర గ్రామాల నుండి 80 టీములు క్రీడాకారులు పాల్గొన్నారు

ఈ కార్యక్రమాలకు శ్రీ పి. వి మనోహర్‌రావు అధ్యక్షత వహించారు గెలుపొందిన క్రీడాకారులకు శ్రీ పి వి రంగారావు బహుమతులు ప్రదానం చేసారు.

గోధుమ ఉత్పత్తిలో జహీరాబాద్ సమితికి ప్రథమ స్థానం

నంగారెడ్డి ఫిబ్రవరి 5

మేలురకం గోధుమ ఉత్పత్తిలో జహీరాబాద్ సమితి రాష్ట్రంలో ప్రథమ స్థానాన్ని ఆక్రమించినది సమితి ప్రాంతంలోని మొత్తం 8154 ఎకరాలలో 1540 ఎకరాల నేలలో యు పి 301 ఆర్ ఆర్ 21, కళ్యాణ సోనా వంటి మేలురకం గోధుమను పండించారు

రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్యన్ సమితి ప్రాంతంలోని 'మల్చల్మ' గ్రామంలో గోధుమ క్షేత్రాలను ఇటీవల సందర్శించిన సమయంలో ఈ విషయాలు తెలిపారు

జిల్లాకలెక్టర్ శ్రీ ఎస్ చక్రవర్తి, వ్యవసాయ పరిశోధకులు చెందిన శ్రీ సీతారామయ్య డిప్యూటి డైరెక్టర్ శ్రీ రామారెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు

దిగ్వాల్ గ్రామంలో బంగాళాదుంపల క్షేత్రాలను కూడా వారు సందర్శించారు సర్పంచు శ్రీ నరసింహారెడ్డి పరమాన రైతులు శ్రీయుతులు శంకరరెడ్డి రామరెడ్డి, తదితరులు వ్యవసాయ డైరెక్టర్, తదితరులు సభ్యులు

ఆర్మూరులో మందార రామచంద్రకు సన్మానం

ఆర్మూరు ఫిబ్రవరి 5

నిజామాబాద్ జిల్లా ఆర్మూరులో శ్రీ నలరాజ రామకృష్ణ కవ్యుడు శ్రీ మందార రామచంద్రను "కృష్ణ సౌండ్స్" యజమాని శ్రీ మాడవేడి నారాయణ నూతన వస్త్రాలతో ఇటీవల సన్మానించారు

ఈ సందర్భంగా ఇందూరు నవకళా నాట్య మండలి వారు "జగదేక వీరుడు" అనే నాటక ప్రదర్శన జరిపారు పలువురు పురప్రముఖులు నాటక ప్రదర్శన చూచి ఆనందించారు

హయత్‌నగర్ ఉపాధ్యాయ సంఘం నూతనకార్యవర్గం

హైదరాబాద్ ఫిబ్రవరి 5

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం హయత్‌నగర్ శాఖ కార్యవర్గ సభ్యులుగా ఈక్రిందివారు ఎన్నికైనారు

శ్రీయుతులు వై రాధాకృష్ణ (అధ్యక్షుడు) టి రాజగోపాల్ (ఉపాధ్యక్షుడు) కె పట్టాభిరామయ్య (కార్యదర్శి) కె నర్సింగరావు (సంయుక్తకార్యదర్శి) కనకయ్య (ఆడిట్ కార్యదర్శి) కె కృష్ణమూర్తి తదితరులు సభ్యులు

కర్నూలు జిల్లాలో చిన్ననీటి పనరుల అభివృద్ధి పనులు

కర్నూలు ఫిబ్రవరి 5 (పిటిఐ)

కర్నూలు జిల్లాలో గ్రామీణ అభివృద్ధి పనుల క్రింద 1970-71 సంవత్సరంలో లక్ష రూపాయల ఖర్చుతో గిరిజన హెక్టార్ల ఆయకట్టును అభివృద్ధి పరుస్తారు 25 చిన్ననీటివనరులక్రింద ఈ ఆయకట్టు ఉన్నది రానున్న మూడు సంవత్సరాలలో కొత్త 75 చిన్ననీటి వనరులను లక్ష రూపాయల ఖర్చుతో 1146 హెక్టార్ల భూమిని సాగుకు అర్హమైనదిగా చేస్తారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
స్టేట్‌బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్
నోటిఫికేషన్
సంగీత విశారద మరియు భూషణ్ పరీక్షలు 1971.

స్టేట్‌బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ కార్యదర్శి నిర్వహించనున్న సంగీత విశారద మరియు భూషణ్ పరీక్షలలో అడ్మిషన్‌కు గవర్నమెంటు కాలేజ్ ఆఫ్ మ్యూజిక్ అండ్ డాన్స్ హైదరాబాద్ మరియు గవర్నమెంటు కాలేజ్ ఆఫ్ మ్యూజిక్ అండ్ డాన్స్ మాదిరువల్లి సికిందరాబాద్‌ల ప్రిన్సిపాల్స్ ద్వారా దరఖాస్తులు అందజేయుటకు ఆఖరు తేదీ 15-2-1971 నిర్ణయించబడినది

పైన పేర్కొన్న పరీక్షలకు సంబంధించి నిర్దేశించబడిన దరఖాస్తు ఫారములను, పరీక్ష ఫీజు చెల్లింపును మున్నగు వివరములు పొందుటకు, అభ్యర్థులు పైన పేర్కొనబడిన కాలేజీల ప్రిన్సిపాల్స్‌ను సంప్రదించవలెను

పరీక్షలు (థియరీ అండ్ ప్రాక్టికల్స్) ప్రారంభమగు నరైన తేదీలు తరువాత ప్రకటించబడును

కార్యదర్శి తరపున,
స్టేట్‌బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, హైదరాబాద్ (ఆ.ప్ర.)

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
టెండరు నోటీసు

కొత్తగూడెంలోని వెం కీ ఇంక్లయిన్ కోల్ స్క్రీనింగ్ ప్లాంటునుండి 'బి' వర్క్ హౌసుకు లారీద్వారా బొగ్గును రవాణా చేయుటకు సీలు చేయబడిన టెండర్లను జనరల్ మేనేజర్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం పోస్టు, ఖమ్మంజిల్లా గారు కోరుచున్నారు

టెండరు ఫారములు రూ.15/- (తిరిగి ఇవ్వబడవు) చెల్లించి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యొక్క జనరల్ మేనేజర్ నుండి పొందవచ్చును

ధరావతుగా రూ. 1,000/- చెల్లించి పొందిన రశీదును టెండరుతో జతపరచి 25-2-1971 తేదీలోగా జనరల్ మేనేజర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు అందజేయవలెను. ధరావతు చెల్లించని మరియు నిర్ణీత తేదీ తరువాత అందిన టెండర్లు తిరస్కరించబడును

జనరల్ మేనేజర్
ది సింగరేణికాలరీస్ కంపెనీ లిమిటెడ్
పోస్టు: కొత్తగూడెం కాలరీస్
ఆంధ్రప్రదేశ్

అమ్మకంపన్ను విధించే కనీసవ్యాపార పరిమితి 15 వేలకు హెచ్చింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (పి.టి.ఐ)

1971 ఏప్రిల్ 1 నుండి అమ్మకం పన్ను మినహాయించే కనీస వ్యాపార పరిమితిని ప్రస్తుతం ఉన్న వదివేల రూపాయల నుండి పదిహేనువేల రూపాయలకు పెంచుతారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న ఈ విషయం వెల్లడించారు

ఈ హెచ్చింపువల్ల అమ్మకం పన్ను వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ఎంత తగ్గుతుందో వెంటనే తెలియరాలేదు.

ప్రాంతీయ నిధుల కేటాయింపులో విచక్షణ లేదు

నీరిసిల్ల శాసనసభ్యుడు రాజేశ్వరరావు వివరణ

(ఆంధ్రభూమి విలేకరి,
వేములవాడ, ఫిబ్రవరి 5)

తెలంగాణా ప్రాంతీయ నిధులు అన్ని జిల్లాలకు సమానంగాను, న్యాయంగాను పంపిణీ చేయడంలేదనీ, కరీంనగర్ జిల్లాకు హెచ్చు నిధులను కర్చుచేస్తున్నారనీ, హైదరాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ లోకిరెడ్డి ప్రభృతులు చేసిన ఆరోపణల గూర్చి నీరిసిల్ల నియోజక శాసన సభ్యుడు శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు పత్రికా విలేకరులతో మాటాడుతూ ప్రస్తుత తెలంగాణాలోని ప్రతిజిల్లాకు ప్రాంతీయాభివృద్ధి పథకం కింద ప్రతిసంవత్సరం ఒక కోటి రూపాయల వంతున కేటాయించగా ప్రాంతీయ సంఘం జనాభా ప్రాతిపదికపై తొమ్మిది కోట్ల రూపాయలను పంపిణీ చేయడానికి నిశ్చయించినదని అన్నారు దీనివల్ల ప్రతి జిల్లాకు సరియైన న్యాయం చేకూరగలదనీ, హైదరాబాద్ సికిందరాబాద్ జంటనగరాల జనాభాను మాత్రం ఆ జిల్లా జనాభాలో చేర్చలేదనీ శ్రీ రాజేశ్వర్‌రావు తెలియచేశారు.

అలా జంటనగరాలను ఈ పథకం నుండి మినహాయించడానికి కారణం ఏమిటని విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ జంటనగరాల అభివృద్ధికి ఈ ప్రాంతీయ నిధులను వెచ్చించాల్సిన అవసరంలేదనీ దానికి వేరేగా మునిసిపల్ బాండ్లేవనీ నిధులు కలవనీ, ఇతర రాష్ట్రాలూ ఎన్నో లక్షల రూపాయలు జంటనగరాల అభివృద్ధికై ఖర్చుచేయడం జరుగుతుందనీ ఆయన అన్నారు.

జంటనగరాల జనాభాను మినహాయించి హైదరాబాద్ జనాభా నిష్పత్తిప్రకారం నిధులను కేటాయించడం జరుగుతుందనీ. జనాభా పాతిపదికగా మహబూబ్‌నగర్ జిల్లా ప్రథమస్థానంలోనూ వరంగల్ ద్వితీయస్థానంలోనూ కరీంనగర్ తృతీయస్థానంలోనూ మిగిలిన జిల్లాలు వాటి వాటి జనాభా పాతిపదికపై నిధులను పొందుతున్నాయని కొందరు ఆరోపించినట్లు నిధుల కేటాయింపులో జనాభా పక్షపాతం లేదని ఆయన ఆ ఆరోపణలను ఖండించారు.

వరంగల్ జిల్లా గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాలకుప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, ఫిబ్రవరి 5

ఏటూరు నాగారం సమితిలోని ఓరాటం గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాలను వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీ కె ఆర్ వేణుగోపాల్ ఇటీవల ప్రారంభోత్సవంచేసారు.

ఈ సందర్భంగా ఏర్పాటయిన సభకు సమితి అధ్యక్షుడు శ్రీ పి లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ 180 మంది గిరిజనులకు 814 ఎకరాల సాగుకు లాయక్కైన భూమి, 7 జతల ఎద్దులు, రెండు ఆయిల్ ఇంజన్లు 60 జతలబట్టలను పంచిపెట్టారు

నేటినుండి డిచ్‌పల్లిలో సీతారామస్వామి కల్యాణోత్సవాలు

నిజామాబాద్ ఫిబ్రవరి 5

నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి (దీక్షా నగరం) గ్రామంలో శ్రీ సీతారామస్వామి కల్యాణోత్సవాలు ఈ నెల 6వ తేదీ నుండి 11వ తేదీవరకు జరుగుతాయి

ప్రతిరోజు స్వామివారి సేవలతోపాటు 10వ తేదీ బుధవారం రథోత్సవం జరుగుతుందనీ. స్వామివారి నూతన వాహనాల ప్రతిష్ఠ జరుపుతారనీ, దేవాలయ కమిటీ అధ్యక్షుడు శ్రీ హన్మంతురెడ్డి పత్రికా ప్రకటనలో తెలియచేస్తూ భక్తులందరు ఉత్సవ కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేసారు

వి. బి. రాజు పర్యటన కార్యక్రమం

హైదరాబాద్ ఫిబ్రవరి 5

తెలంగాణా యునైటెడ్ కండ్ నాయకుడు శ్రీ బి వి రాజు రేపు (6వ తేదీ) మెదక్ జిల్లాలోని నరసాపూర్, గద్వాల్ ప్రాంతాలలో పర్యటిస్తారు 7వ తేదీన హైదరాబాద్ సమీపంలోని బాబానగర్ సందర్శిస్తారు

12వ తేదీనుండి 15వ తేదీవరకు అదిలాబాద్ జిల్లాలోనూ 16వ తేదీన కరీంనగర్ జిల్లాలోనూ 18-19 తేదీలలో సిద్దిపేట నియోజకవర్గంలోనూ పర్యటిస్తారు 22-23 తేదీలలో మిర్యాలగూడా. 25 నుండి 27వ తేదీవరకు నిజామాబాద్ జిల్లాలో పర్యటిస్తారు.

తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు ఏర్పాటుచేసే బహిరంగ సభలలో ఆయన ప్రసంగిస్తారు

నగరంలో వరదల నిరోధానికి 2 కోట్ల ఖర్చుతో కార్యక్రమాలు

తిసభ్య సంఘం సిఫార్సు: డ్రైనేజి ఏర్పాట్ల సమగ్ర సర్వే అవసరమని సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (ఎ ఎన్.ఎస్)

గత సెప్టెంబర్ వేలో నగరంలో సంభవించిన వరదల దృష్ట్యా నగరంలోని డ్రైనేజి ఏర్పాటు నగరం చుట్టుగల నీటి ప్రవాహాల గురించి పరిశీలన జరపడానికి ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటి. ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్టు ఎ ఎన్.ఎస్ కు అధికార వర్గాల వల్ల తెలిసినది

ఈ కమిటిలో కార్పొరేషన్ ప్రత్యేకాధికారి శ్రీ సి. ఎస్ శాస్త్రి, రోడ్స్ బిల్డింగ్స్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఏ ఎస్ సత్యనారాయణరావు, ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ డి ఎస్ స్వామి ఉన్నారు

వరదల నిరోధానికి నీటి ప్రవాహాలను మళ్లించాలని అప్పర్ సాగర్ కాలువ. మల్లాపూర్ కాలువ. హుస్సేన్‌సాగర్ కాలువ మలక్‌పేట మరికి కాలువల తీరాలను మరమ్మతు చేయాలని ఈకమిటి సూచించినట్టు తెలుస్తున్నది

అయితే ఈ పనులకు రెండు కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేసినట్టు కూడా తెలుస్తున్నది

డ్రైనేజి ఏర్పాట్ల గురించి సమగ్ర సర్వే అవసరమని దీనికోసం ఖర్చు అంచనాలను తయారు చేయాలని కూడా ఈ కమిటి సూచించినట్టు తెలుస్తున్నది.

నగరంలో వరద నివారణ కార్యక్రమాల అవసరాలకై కేంద్రం ఇటీవల 4 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు చేసిన విషయం పాఠకులకు విదితమే

నాగార్జున సాగర్‌లో రాష్ట్రసహకార సంఘం సర్వసభ్యసమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

విజయవాడ ఫిబ్రవరి 5

రాష్ట్రసహకార సంఘం సర్వసభ్యసమావేశము నాగార్జున సాగరులో ఇటీవల జరిగింది సంఘం అధ్యక్షుడు శ్రీ పి. యస్. గురవారెడ్డి అధ్యక్షత వహించారు

సమావేశములో పెక్కుమంది సభ్యులు వరిపొలాలకు నివేదిక ముందు వంపకుండా, సమావేశములో సభ్యులకు యిచ్చినందుకు తమతీవ్ర అసంతృప్తి తెలిపారు

ఆడిట్ రిపోర్టులో యింతకుముందు లేనిన తప్పులను సరిదిద్దుకొనకుండా మళ్లీ పొరపాట్లుచేసి, సంఘాన్ని 'సి' క్లాసుకు తెచ్చినందుకు రాజమండ్రి ప్రతినిధి శ్రీ సుబ్బారావు నిరసన తెలిపారు

జగిత్యాల ప్రతినిధి ప్రసంగిస్తూసంఘం నిర్వహిస్తున్న పింటింగ్ ప్రెస్. యూనియన్‌కు తలనొప్పిగా వున్నదన్నారు

విశాఖపట్టణము ప్రతినిధి శ్రీ ఎం.ఎ. రెడ్డి ఎం. యల్. సి ప్రసంగిస్తూ యీ ఆడిట్ రిపోర్టుచూస్తుంటే దుఃఖము విచారము కలుగుతున్నదన్నారు

ఉయ్యూరు భూమితనఖా బ్యాంకుఅధ్యక్షుడు శ్రీవెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ యూనియన్ సభ్యులొవున్నప్పుడు విద్యనిధిని ఎక్కడనుండి సమకూర్చవలయునని ప్రశ్నిస్తూ, 88వేల రూపాయలు పెట్టి పల్లిసిటీ బ్యాన్సుమకొనుటకు ప్రయత్నించుట అర్థరహితమన్నారు పల్లిసిటీ బ్యాన్సును తొలగకూడదని సమావేశములోని పెక్కుమంది సభ్యులు వత్తిడి తెచ్చి, బ్యాన్సుకొనుట మానివేసారు

ఉయ్యూరు ప్రతినిధి మరియు యూనియన్ మేనేజింగ్ కమిటి డైరెక్టర్ శ్రీ మాగంటి కోటారావుదాసు ప్రసంగిస్తూ గత సంవత్సరములోనితప్పులను సరిదిద్దుకొనగలమని అధ్యక్షుడు హామీఇస్తున్నారు అది స్పెషలాపీసరుకాలములోనిది కాబట్టి వరిపొలాలా నివేదికను ఆమోదించవలసినదిగా సభ్యులను కోరినమీదట దాని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. శ్రీదాసు రాష్ట్రములోని అన్ని శాఖలు రాష్ట్ర యూనియన్‌కు ఆర్థిక స్థోమత చేకూర్చవలసినదిగాకూడ సభ్యులను కోరినారు.

అర్బన్ రేంజి సర్వసభ్య సమావేశమును గుడివాడలో మార్చి మూడవ వారంలో ఏర్పాటు చేయుటకు. వర్కే యూనియన్ సర్వసభ్య సమావేశమును విశాఖపట్టణములో ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు.

ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సహకార సంఘముల రిజిస్ట్రార్ శ్రీ సయ్యద్ హసీమ్ అలీ. హైదరాబాదు జిల్లా వరిషర్ వైర్మన్ శ్రీ యం లోకిరెడ్డి, శ్రీ కె ప్రభాకరరెడ్డి (ఎం. ఎల్ సి) కూడా సమావేశములో ప్రసంగించారు.

సమావేశమునకు ఆంధ్రప్రదేశ్ నలుమూలలనుండి 200 మందికిపైగా సభ్యులు హాజరైనారు తొలుత వాగార్జునసాగరు సహకార కేంద్ర సోర్టు (సంఘ మిత్ర) అధ్యక్షుడు శ్రీ వీరాస్వామి అతిథులకు స్వాగతము పలికారు

సభా పారంభములో ఇటీవల స్వర్గస్థులైన విజయనగరము సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ టి యల్ యన్. రాజు సంస్మరణార్థము ఒక నిమిషము మౌనము పాటించారు

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. అనంతరెడ్డి వందన సమర్పణతో సభ ముగిసినది

సమావేశ సంతరము యూనియన్ సభ్యులు వాగార్జునసాగరు డామ్‌ను, వాగార్జున కొండను, విజయవురి స్టోర్సు "సంఘ మిత్ర"ను సందర్శించారు.

పాతరాజంపేట హరిజనుల ఇళ్లస్థలాలకై పట్టాల పంపిణీ

కామారెడ్డి, ఫిబ్రవరి 5

కామారెడ్డి పంచాయతీ సమితికి చెందిన పాత రాజంపేట గ్రామంలోని హరిజనులకు ఇటీవల బ్లాకు అభివృద్ధి అధికారి శ్రీ ఎమ్ రామనరావు ఇళ్లస్థలాల పట్టా సర్టిఫికెట్లు పంచిపెట్టారు

హరిజనులకు కేటాయించిన స్థలాలలో గృహనిర్మాణం చేసుకోడానికై కుటుంబానికి 100 రూపాయల వంతున 2500 రూపాయలు పంపిణీ చేసారు

పక్కన గృహాలను నిర్మించుకుని తమతమ గృహాలలోపాటు హరిజనవాడను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ రామనరావు హరిజనులకు సలహా చెప్పారు.

భారత దేశంలోని ప్రముఖ మిల్లుల నుండి తెప్పించిన
సరిక్రొత్త రకములు
సూటింగులు * షర్టింగులు * ఖుష్‌షర్టింగులు
మోడెల్లా * రేమాండ్
దినేష్ * డిగ్‌జామ్
గ్వాలియర్ * డి. సి. ఎం.
TEREX Shopping Centre
అబిడ్‌రోడ్, హైదరాబాదు
ఫోన్: 68092
A.A.

మీ దాంపత్య జీవితం ఆనంద దాయకంగా వున్నదా? లేకపోతే చాలా అనుభవము గల డా॥ మలిక్ స్పెషలిస్టును సంప్రదించండి బలహీనతకు సరాల బలహీనతకు నిక్కచ్చియైన చికిత్స చేయబడును 150 సంవత్సరాల నుంచి వైద్యమనేది వారి ఇంట వంశపారంపర్యముగా వచ్చుచున్నదని మరువకుడు ఆయనను మీరు సంప్రతించి కొత్త జీవితమును కొత్త శక్తి బలాన్ని పొంది మీ దాంపత్య జీవితాన్ని ఎందుకు సుఖమయం చేసుకోకూడదు? చికిత్స గోప్యముగా ఉంచబడును మందులు యంత్రాలతో చికిత్స చేయబడును వెంటనే గుణమిచ్చును. సంప్రతింపు వేళలు ఉదయం 9-00 నుంచి 1-00 వరకు; 5-00 నుంచి 8-00 వరకు ఫోన్ నంబర్ 85401 ఆదివారాలు కూడా డిస్పెన్సరీ తెరచి వుంటబడును

మోడరన్ డిస్పెన్సరీ వింకటేశ్వరాలయం వద్ద పబ్లిక్ గార్డెన్ దగ్గర సికింద్రాబాద్

భారత తంతి తపాలాశాఖ
ఆంధ్రా సర్కిల్

చెరికామ్, అకౌంట్స్ క్లర్కులో టైప్‌స్కేల్ క్లర్కుగా నియమించబడుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి వేతనము రూ 110-4-150-5-175-ఇబి-6-205 ఇబి-7-240 మరియు కేంద్రప్రభుత్వోద్యోగులుకుగల అలవెన్సులు.

2. మొత్తం ఖాళీలు 8 వీటిలో ఒకటి షెడ్యూలు జాతులకు కేటాయించబడినది మిగతా రెండు కేటాయింపులేనివి

3 ఆంధ్రా సర్కిల్‌లోని ఇంజనీరింగ్ డివిజనులో అభ్యర్థులను ఎన్నుటికైనను బదిలీ చేయవచ్చును.

4 వయస్సు: 1 జులై 1970 తేదీనాటికి 18 సం. తక్కువగానీ, 28 సం.లు హెచ్చుగానీ ఉండరాదు గరిష్ఠవయో పరిమితి షెడ్యూలు జాతులు/వర్గాలు. ఎక్స్ సర్వీస్‌మెన్. వలన వచ్చిన స్వల్పకాలము మరియు దరఖాస్తు ఫారములో వివరించబడిన మరికొన్ని వరాల అభ్యర్థులకు మినహాయింపబడును

5 విద్యార్హతలు. ఎట్టి రాష్ట్ర ప్రభుత్వ బోర్డుగానీ లేక యూనివర్సిటీగాని నిర్వహించిన మెట్రిక్యులేషన్ పరీక్ష లేక దానికి సమాన అర్హతగానీ కలిగియుండవలెను. ఎస్ ఎస్ సిలో ఉత్తీర్ణులైనవారు కూడా అర్హులు కాని హైయ్యర్ సెకండరీ మల్టీపర్పస్ స్కూల్స్‌లో 11వ. తరగతి ఉత్తీర్ణులైనవారు అర్హులు కాకూడదు పరీక్షల మార్కుల శాతము. ఉన్నత తరగతులకు అర్హత గల బోనస్ మార్కులను. స్పోర్ట్స్ అర్హతలను బట్టి నియామకమును జరుగుతుంది

6 అభ్యర్థులతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు నియమితులయిన అభ్యర్థులకు మాత్రమే వలితములు తెల్పబడును.

7. దరఖాస్తుఫారముల జిపిఓ మరియు ఆంధ్రా సర్కిల్‌లోని అన్ని హెడ్ పోస్టాఫీసులలో 2-3-1971 వరకు ఉచితముగా పొందవచ్చును పోసు ద్వారా అవి పంపబడవు.

8 పూర్తి చేయబడిన దరఖాస్తు ఫారములు, అవసరమైన పత్రములతోపాటు నేరుగా లేక సక్షేమమున గల ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజ్ ద్వారా లేదా ప్రభుత్వోద్యోగులైన పక్షంలో తమ కార్యాలయాధిపతుల ద్వారా మా కార్యాలయానికి 6-3-1971 తేదీలోగా అందజేయవలెను దరఖాస్తులు పోస్టు స్కేల్ సైజులో టైపుచేసినవి లేక చేతి వ్రాతవి కూడా స్వీకరించబడును అవసరమైన పత్రములు దరఖాస్తులతోపాటు పంపకుండా విడిగా పంపిన పక్షంలో స్వీకరించబడవు. లోపములుగల మరియు నిర్ణీత తేదీ తరువాత అందిన దరఖాస్తులు కూడా తిరస్కరించబడును

9. గత రిక్రూట్‌మెంటులో గ్రూపువారీగా వివరి అభ్యర్థి యొక్క మార్కులను అభిలాషగల అభ్యర్థుల కొరకు ఈ దిగువ తెల్పుతున్నాము.

అన్‌రిజర్వుడ్ గ్రూపులో వివరి అభ్యర్థి:			76.5%
షెడ్యూలు జాతుల	"	"	72.6%
షెడ్యూలు వర్గాల	"	"	67.9%
ఎక్స్‌సర్వీస్‌మెన్	"	"	52.8%

పోస్టుమాస్టర్ జనరల్
ఆంధ్రా సర్కిల్
హైదరాబాద్-1
davp 210 (707)/70.

వ్యాపార సరళి

ఉస్మాన్‌గంజ్ దరలు

మెసర్స్ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ
5-2-71

తెల్ల జొన్నలు	105-00	118-00
దడ్డి	72-00	85-00
పచ్చలు	72-00	76-00
పసుపు	190-00	215-00
కందులు	110-00	112-00
ఎర్రకందులుదిన్నవి	95-00	108-00
పెసలు	115-00	120-00
మినుములు	140-00	145-00
శనగలు	100-00	104-00
ఉలవలు	52-00	58-00
బెల్లము	72-00	88-00
నల్లలు	60-00	68-00
తీడలు	55-00	56-00
మక్క జొన్నలు	56-00	58-00
మిర్చి	250-00	400-00
దింతవండు	150-00	220-00
ఎర్రగడ్డ	150-00	160-00
తల్లిగడ్డ	10-00	16-50
గోధుమలు	95-00	120-00
ఎర్ర గోధుమలు	—	
కుసుమలు	136-00	158-00
నువ్వులు	250-00	285-00
జనాతి పలుకులు	—	
పెదవి	226-00	228-00
ఆముదాలు	166-00	167-00
పెద కంది పప్పు	150-00	155-00
చిన్న కంది పప్పు	135-000	138-00
మినప పప్పు	195-00	200-00
పెసర పప్పు	160-00	162-00
శనగ పప్పు	112-00	113-00
తిరశనగ పప్పు	125-00	128-00
దనియాలు	150-00	195-00
జనాతి జాయ	165-00	170-00

జామాబాదులో త్వరలో పన్నుతాధికార్ల ప్రాంతీయ సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్ ఫిబ్రవరి 5

ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణ సమస్యలను గురించి చర్చించడానికి త్వరలో నిజామాబాద్‌లో ప్రాంతీయ పన్నుతాధికారుల సమావేశం జరుగగలదని ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ అబుల్ఖాదర్, పోలీసు డి.ఐజి శ్రీ శ్రీనివాసన్ మహబూబ్‌నగర్ నిజామాబాదు హైదరాబాద్ నల్లగొండ మెదక్ జిల్లాల పోలీసు సూపరింటెండెంట్లు, కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొనగలరని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరు శ్రీ అనదుల్లా సయీద్ మీడ విలేకరికి చెప్పారు

సమితి సభ్యత్వానికై భూటాన్ దరఖాస్తు
9వ తేదీన పరిశీలన

న్యూయార్క్ ఫిబ్రవరి 5 (రాయిటర్)

ఐక్యరాజ్యసమితిసభ్యత్వానికి భూటాన్ పెట్టుకున్న దరఖాస్తును పరిశీలించడానికి భద్రతా మండలి మంగళవారం మధ్యాహ్నం సమావేశమవుతున్నది

భద్రతామండలి భూటాన్‌ను సమితిలో 128వ సభ్యదేశంగా చేర్చుకొనడానికి జనరల్ అసెంబ్లికి సిఫారసు చేయగలదు సెప్టెంబర్‌లో జనరల్ అసెంబ్లి సమావేశమైనప్పుడు భద్రతామండలిచేసే సిఫారసును ధృవీకరించుతుంది.

అలియాబాద్‌లో గాంధీ వర్ధంతి

హైదరాబాద్, ఫిబ్రవరి 5

అలియాబాద్ జూనియర్ కళాశాల ఆవరణలో గత నెల 30వ తేదీన గాంధీ వర్ధంతి జరిపారు ఈ కార్యక్రమానికి రాష్ట్రమాజీ హోమ్‌మంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ అధ్యక్షత వహించారు.

అంతకుముందు ముఖ్యఅతిథులకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె రామారావు స్వాగతము చెప్పారు.

అధ్యక్షుడు శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ బాపూజీవటానికి మార్గదర్శులంటక లేదనిచెప్పారు.

బాపూజీ జీవితలక్ష్యాలను వివరిస్తూ విద్యార్థులు పురోగమించాలనిప్రసంగించారు శ్రీ నారాయణరావు. శ్రీ మాజీక్యాప్టన్ ప్రసాద్ బృందం భజన కార్యక్రమం నిర్వహించారు

ఆ తర్వాత శ్రీ దేవేందర్‌యోగి మూర్తి యజ్ఞంచేసి రాష్ట్ర పాడుకున్నారు సభికులకు వివరించారు యోగానంద ప్రదర్శన ఆయన జరిపారు

బాపూజీ జీవితానుభవాలను, కార్యదీక్షను కొనియాడుతూ అధ్యక్షుడు శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ ప్రసంగించారు

నగరపుస్తకవిక్రయదార్ల ప్రచురణకర్తల సంఘం

హైదరాబాద్ ఫిబ్రవరి 5

జంటనగరాలలోని పుస్తకాల ప్రచురణకర్తలు విక్రయదార్ల సంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగినది.

ఈ సమావేశానికి శ్రీ వి వి పురోహిత్ అధ్యక్షత వహించారు.

మారిన కార్యవరాలిని ఈ క్రింది వారు ఎన్నికైనారు

అధ్యక్షుడు శ్రీ ఎన్ సి. లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీయుతులు మునిశ్రీ. ఎస్ ఎ హైదర్. కార్యదర్శి శ్రీ కె. రామచంద్రయ్య, సంయుక్త కార్యదర్శి శ్రీ కె.జి కృష్ణమూర్తి కోశాధికారి శ్రీ పి. శంకరయ్య

ఇంకా 11 మంది కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు

ఆకాశవాణి

ఆదివారం 7-2-1971

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై)
62.50 మీ (4800 కిలో సై)
ఉ॥ 6.25 నుండి 7.45 వరకు
42.02 మీ (7140 కిలో సై)
ఉ॥ 8.00 నుండి 8.30 వరకు
ఉ॥ 9.45 నుండి సా॥ 5.15 వరకు
42.02 మీ (7140 కిలో సై)
62.50 మీ (4800 కిలో సై)
సా॥ 5.55 నుండి రా॥ 10.35 వరకు

ఉ॥ 6.00 వందేమాతరం 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.50 స్తుతిమాల 7.00 తెలుగులో వార్తలు 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 7.45 శ్రీ రామమూర్తి. వయోలిన్ 8.00 హిందీలోవార్తలు 8.15 ఆంగ్లములో వార్తలు 8.30 చిత్రసీమ 9.00 పాల్కాట్ కె. వి బాలాయణస్వామి మృదంగం 10.00 బాలావరణసూచన. ప్రసార సమాప్తి

మ॥ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగవల్లి 1.30 ఆంగ్లములో వార్తలు 1.40 చిత్రసీమ 1.50 తెలుగులో వార్తలు 2.00 బాలావరణ సూచన. చిత్రసీమ 2.15 బాలవినోదం 3.00 దసరా బుల్లోడు సంక్షిప్తశబ్దచిత్రం 4.00 ప్రసార సమాప్తి

సా॥ 5.30 పాకాల సావిత్రీదేవి 5.55 ప్రసార విశేషాలు 6.00 ఆంగ్లములో వార్తలు 6.05 ప్రాంతీయవార్తలు 6.15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్. కడపలు మాత్రమే 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారము 6.30 గ్రామసీమలు 7.00 తెలుగులో వార్తలు 7.15 వ్యవసాయం, గృహ నిర్వహణ 7.30 సి. హెచ్ శ్రీమళంకరరావు 8.00 అనుకొన్నంత తేలికకాదు 8.10 ఈ మానవపాట: 8.15 మీరుకోరిన పాటలు 8.45 హిందీలో వార్తలు (కడపవిశాఖపట్టణాలు మాత్రమే) 9.00 ఆంగ్లములో వార్తలు 9.30 రాగం, తానం, పల్లవి (విజయవాడ నుండి రిలే) 10.15 విజయవాడ వరకు 10.30 ఆంగ్లములో వార్తలు 10.35 బాలావరణసూచన ఉపగణమన. ప్రసార సమాప్తి

కడప

333.3 మీ 900 కిలో సై.)
సా॥ 5.55 నుండి రా॥ 10.35 వరకు
శనివారములు మాత్రమే
సా॥ 5.55 నుండి రా॥ 11.05 వరకు

విశాఖపట్నం

[illegible] మీ (950 కిలోసై.)
సా॥ 5.55 నుండి రా॥ 10.35 వరకు

హైదరాబాద్-బి

317.4 మీ (1360 కిలో సై.)

ఉ॥ 6.00 వందేమాతరం 6.10 సంగీత 6.35 హిందీలో వార్తలు 6.40 ఆంగ్లములో వార్తలు 6.45 చిత్రవట్ సే 7.15 విద్యార్థులకు 7.45 హిందూస్థానీ సంగీతం 8.00 చిత్రసీమ 8.30 వాణిక 9.00 సి.హెచ్. శ్రీమళంకరరావు 10.00 బచ్చోంకేలియే 10.30 కన్నడ కార్యక్రమము 11.00 ప్రసార సమాప్తి

మ॥ 2.00 చిత్రవట్ సే 2.10 ఉర్దూలో వార్తలు 2.20 సుగం సంగీత్ 2.30 మరాటి కార్యక్రమము 2.55 విరామ సంగీతం 3.00 ప్రసార సమాప్తి.

సా॥ 5.30 చిత్రవట్ సే 7.15 కడపల కార్యక్రమము (ఉర్దూ) 7.45 చిత్రసీమ 8.15 సర్దార్ కడపల కార్యక్రమము (హిందీ) 8.45 హిందీలో వార్తలు 9.00 చిత్రవట్ సే 9.15 ఉర్దూలో వార్తలు 9.30 ఉర్దూలో కార్యక్రమము 10.30 ఉపగణమన. ప్రసార సమాప్తి.

విజయవాడ

ఉ॥ 6.00 వందేమాతరం. భక్తిరంజని ప్రసార విశేషాలు 6.10 భక్తిరంజని 6.40 ఆంగ్లములో వార్తలు 6.45 సూక్తిముక్తావళి 6.50 పొంగల్ పనులు 7.00 తెలుగులో వార్తలు 7.15 సంగీత శిక్షణ (సీనియర్లకు) 7.30 అమరవాణి సంస్కృత కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 7.45 హిందీ పాఠం 8.00 హిందీలో వార్తలు 8.15 ఆంగ్లములోవార్తలు 8.30 తొమ్మరిల్లు 9.15 ప్రసార సమాప్తి.

మ॥ 11.45 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తంగవల్లి 1.30 ఆంగ్లములో వార్తలు 1.40 పరిడి పంటలు 1.50 తెలుగులో వార్తలు 2.00 బాలావరణ సూచన 2.01 నాళం వసంతగుప్త 3.00 సంక్షిప్త శబ్దచిత్రం (హైదరాబాద్ నుండి రిలే) 4.00 ప్రసారసమాప్తి.

సా॥ 5.30 (హైదరాబాద్‌వలె 5.55 ప్రాం

12 లక్ష 3 రూపాయలు మాత్రమే

సులభమైన వాయిదాలలో
రేడియోలు, ఆన్సిస్టర్లు, వంటాలు, జాలీలు, స్టీల్‌వర్నిచర్, స్టెయిన్‌లెస్‌స్టీల్ డిన్నర్‌సెట్, సైకిల్స్, సూయింగ్ మిషన్లు సోఫా-కమ్‌బెడ్, ప్రెషర్ కుక్కర్లు మొదలగు విలువైన వస్తువులు పొందుటకు 1, 2, 3, రూపాయల పెట్టుబడి పెట్టండి లేదా మీకు నచ్చే ఏ ఇతర వస్తువు జాబితాలో చేరుటకు అవకాశం.
తేదీ, 12-2-71
ముఖ్య ప్రకటన
ఇంత వరకు వాయిదాల పైకం చెల్లించని సభ్యులు 12-2-71 తేదీలోపు చెల్లించవలెను.
జిల్లాల సభ్యులు తమ మనియార్డర్లతో పాటు స్కీము నెం: కార్డు నెం; మరియు గ్రూపు నెం. కూడా తెల్పవలెను.
సంప్రదించండి: పి. పి 85401
శాంతి ఎంటర్ ప్రైజెస్ స్కీమ్స్
గవర్నమెంట్ రిజిస్టర్డు నెం. 809
గాంధీ విగ్రహంవద్ద నారాయణగూడ యూనివర్సిటీరోడ్
హైదరాబాద్-29 ఆం. ప్ర
SHANTI PUBLICITY (R-4851)

అడ్వాన్సు బుకింగ్ కోసం త్వరపడండి!
నిరాశ చెందకండి!!
విలన్ శ్రీ రాజనాలను తెలుగు నాటకంలో ప్రత్యక్షంగా చూడటానికి ప్రేక్షకులు గాంధీ భవన్, హైదరాబాదుకు, గుజరాతి సేవా మండల్, సికింద్రాబాదుకు అసంఖ్యాకంగా తరలి వస్తున్నారు. ఇంట సగరాలలో స్త్రవథముగా తలన చిత్ర నటీనటులను ఒకేసారి చూసే అవకాశం.
శ్రీసాయి కళాత్మ మండలి సమర్పించు
"పద్మశ్రీ"
శ్రీ రాజనాల అండ్ పార్టీ
ఫిబ్రవరి 1971 సా 7-30 గం గాంధీ భవన్.
8-2-1971 రా. 9-30 గం. గుజరాతి సేవా మండల్ కార్యాలయం. ఆర్యసమాజ్ భవనం సికింద్రాబాద్.
అడ్మిషన్ రేట్లు: రూ. 20/-, 10/-, 5/-, 3/-
టికెట్లు దిగువ చోట్ల లభిస్తాయి —
దానయ్య పాన్ షాపు (హైదరాబాదు సూపర్‌బజారు ఎదుట), హోటల్ కృష్ణాజ్, చిక్కడపల్లి; తాజ్‌మహల్ హోటల్, ఆనంద భవన్ సికింద్రాబాద్
(H.A.)

ఓరియంటల్ ఫ్యాక్టరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు
(రిజిస్టర్డు కార్యాలయం. 1561, చర్చిలేన్, కాశ్మీర్‌గేట్, ఢిల్లీ)
హైద్రాబాదు
15-8-295, గోషామహల్ రోడ్డులో తమ బ్రాంచి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నారని తెల్పుటకు సంతోషిస్తున్నారు.
దిగువచోట్ల వీరి కార్యాలయాలు ఉన్నాయి:
ఢిల్లీ-కలకత్తా-బొంబాయి-బెంగళూరు-జలంధర్-లూధియానా-అమృత్‌సర్-నాసిక్-ఫరీదాబాదు-గజియాబాదు-ఘలియా మరియు సూరత్
వీరి అసోసియేట్లు
భారతదేశమంతటా ఉన్నారు
అన్ని స్టేషన్లకు బుకింగులు స్వీకరించబడును
(A.A.)

దండాయుధపాణి ఫిలింస్ సమర్పించు దేవర్ వారి
"THUNAIVAN"
"తునైవన్" (తమిళం)
[అవధ్యాండవుడు] కాంతబాగం కలర్ చిత్రం
* కర్ణపేయమైన- వీనుల విందైన మృదుమధుర మంజుల సంగీతము
* నయనానందకరమైన మనోహర ప్రకృతి దృశ్యములు.
* కడుపుబ్బ నవ్వించు సంభాషణలు
* ఆలు-మగల ఆస్తిక నాస్తిక విచిత్ర మనః ప్రవృత్తుల నిశిత విమర్శాత్మకమైన సంఘర్షణతో-అశ్రిత భక్త పరిపాలకుడు. దీనదయాళుడు, కరుణామయుడైన సుబ్రహ్మణ్యస్వామి లీలావిలాసములు.
* "మైక్కిన నీకు మొక్కవలె-మోక్షమొసంగిన నీవీయవలె". "అన్యదైవములను కొలువ-నీదు పాదములు విడువ"నని మూఢభక్తితో. అచంచల-భక్తి విశ్వాసములతో, పంచభూతములు పనిగట్టకొని పటి పీడించినా-భగవంతుని భక్తిపరీక్షలో అష్టకష్టములను సహనముతో భరించి, ఆత్మరాహిత్యముకొరకై-పశాత్తాపుడు దీనజన బాంధవుడు, అభయ ప్రదాతయైన కుమారస్వామి పాదపంకజములనే ఇహపర పాదసములుగాయెంచి, నమ్మి సేవించి-శాశ్వత మోక్షమును సాధించిన "వేలాయుధం"యొక్క భక్తిరస ప్రధానమైన కరుణరసపూరిత కమనీయకథా సంవిధానముతోకూడిన పాటలేనిమేటి అపూర్వ వర్ణచిత్రరాజము.
* హస్తశిల్ప కళనుసంతరించుకొని, నిత్యనూతన కళావిలాసములతో విరాజిల్లుతూ భారతదేశ కీర్తి ప్రతిష్ఠలను దశదిశల వ్యాపింపజేసిన మహశిల్పాచార్యుల అమూల్య జీవితత్యాగఫలములైన అపూర్వమైన శిల్పకళా నైపుణ్యమును ప్రతిఫలింపజేయు సుందర దేవాలయములు. పుణ్య క్షేత్రముల సువర్ణ స్వప్నములతో నేత్రానందకరముగ వర్ణములలో తీర్చిదిద్ది వరపసిందలందు-తరించండి.
* వర్ణములో మయూర-నాగరాజుల కలహము మరొక మనోహరదృశ్యము యిందు ప్రత్యేకాకర్షణ.
* ప్రతివారు కుటుంబసమేతంగా తప్పక చూడవలసిన అపూర్వ చిత్రము.
ప్రతి శుక్రవారము, శనివారము మరియు ఆదివారములలో ఉదయం ఆటలు :
ప్లాజా 10—30 గం. వంగమ్ 11—30 గం.
విడుదల :— శ్రీబాలాజీ ఎంటర్‌ప్రైజెస్, సికింద్రాబాద్

క్రీడాభూమి

విజ్జి ట్రాఫీ క్రికెట్ ఫైనల్స్‌లో దక్షిణ మండలం గెలుపు తథ్యం

మద్రాస్, ఫిబ్రవరి 6 పి టి ఐ,యు ఎన్.ఐ

సురేష్‌టాండన్ 76 మహమ్మద్ ఇబ్రహీమ్ 54. కలసి తొమ్మిదవ వికెటు పత్రనానికి ముందు 87 నిమిషాలలో 126 పరుగులుచేసి, విజ్జి ట్రాఫీ ఫైనల్స్‌లో దక్షిణ మండలానికి విజయావకాశాలు తప్పించారు

నిన్న ఆటముగింపు సమయానికి 150 పరుగులు మాత్రమేతేసిన దక్షిణమండలం జట్టు వేరు 420 పరుగులకు రెండవ ఇన్నింగ్సును పూర్తిచేసినది

విజయం సాధించ డానికిగాను 470 పరుగులు చేయవలసిన ఉత్తర మండలం జట్టు నేడు ఆటముగింపు సమయానికి మూడు వికెట్ల నష్టానికి 42 పరుగులు మాత్రమే చేసినది ఉత్తర మండలం జట్టులోని ఆటగాళ్ళు ఎంతవరకు బ్యాటింగ్ చేయగలరో చేరిక్ చేస్తే దక్షిణ మండలం విజయం తథ్యమనిపిస్తున్నది

భారత క్రికెట్ జట్టు వెస్ట్ ఇండీస్ పర్యటన ప్రారంభం

కింగ్స్‌టన్, (జమైకా) ఫిబ్రవరి 6 (రాయిటర్)

భారత క్రికెట్ బృందం వెస్ట్‌ఇండీస్ పర్యటన నేడుజమైకాపై సబీనాపార్కులో ప్రారంభమయ్యే ఆటతో ప్రారంభమౌతుంది.

భారత క్రికెట్ బృందం ఇక్కడకు ఒకరోజు ఆలస్యంగా చేరడంవల్ల నిన్న ఒక రోజు మాత్రమే ప్రాక్టీస్ జరుపుకోవడానికి పాలుపడినది అయితే న్యూయార్క్‌లో ఉండి పోయిన వారి ఆట పరికరాలు (కిట్) ఇక్కడకు చేరకపోవడంవల్ల వాటిని అరువు తీసుకోవలసి వచ్చినది.

నిన్న రాత్రి ఇక్కడకుచేరే విమానాలలోనే ఆటగాళ్ళ కిట్ వంపించగలమని న్యూయార్క్‌లోని విమాన సంస్థ ఉద్యోగులు క్రికెట్ జట్టు మేనేజర్‌కు టెలిఫోన్‌లో మాట్లాడి నప్పుడు హామీ ఇచ్చారు.

1962లో భారత క్రికెట్ బృందం వెస్ట్ ఇండీస్‌లో పర్యటించినప్పుడు కూడా ఇదే అనుభవం ఎదురైనది. ట్రినిడాడ్‌లో భారత జట్టు తొలి ఆట ప్రారంభం కావడానికి ఆరు గంటల ముందుగా మాత్రమే కిట్ వచ్చినది.

నేడు ప్రారంభమయే ఆటలో పాల్గొనే భారత ఆటగాళ్ళను నిర్ణయించడానికిగాను జట్టు మేనేజర్, కెప్టెన్ వైస్-కెప్టెన్ సంప్రతించుకునే సమయం కూడా లేదు కిట్ రాలేదనే ఆందోళనే వారిలో ద్యోతక మౌతున్నది.

ఆట ప్రారంభం కావడానికి ముందుగా జట్టులోని ఆటగాళ్ళ పేర్లను ప్రకటిస్తారు.

కబాడీ జట్టుకు శిక్షణ ఇవ్వడానికై హైదరాబాద్ క్రీడాకారుని ఎంపిక

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (పిటిఐ)

ఈ నెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే జాతీయ కబాడీ పోటీలలో పాల్గొనే తంతి తపాలాశాఖ జట్టుకు శిక్షణ ఇవ్వడానికై హైదరాబాద్ టెలిఫోన్స్‌కు చెందిన కె. హరిదర్శన్‌ను ఎంపిక చేసారు

హైదరాబాద్ టెలిఫోన్స్‌కు చెందిన జానీ జి జానుదేవ్‌ను తంతితపాలాజట్టులో ఆడటానికై ఎంపిక చేసారు

రిఫరీలు

హైదరాబాద్‌కు చెందిన నయ్యద్ చందా హుస్సేన్, అప్పాసాహెబ్ కలుకేర్, కె కృష్ణ, జి విజయకుమార్, డి రామయ్య ఎ బాలకృష్ణ లూ ఆడుగుతు రిఫరీలుగ జాతీయ కబాడీ పోటీలను (ఢిల్లీ) ఆహ్వానించారు.

మెదక్ జిల్లా సంక్షేమ హాస్టళ్ళ సిబ్బంది సంఘం

మెదక్, ఫిబ్రవరి 6

మెదక్ జిల్లా సంక్షేమ హాస్టళ్ళ నిర్వహణాధికారుల సంఘ కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు

కోశాధికారులు కె. సాయిలు (అధ్యక్షుడు) బి చంద్రయ్య (ఉపాధ్యక్షుడు) ఎ సత్యనారాయణ (కార్యదర్శి) సి విఠల్‌దాస్ (సంయుక్త కార్యదర్శి) సి. హెచ్ భాస్కర్ రావు (కోశాధికారి) కె రాములు, ఎం. తత్వరయ్య ఎం. ఎ విఠల్. బి. వెంకయ్య, కె. చంద్రమౌళి (సభ్యులు) బాలముకుందరావు (వలహాదారు).

ఎస్.ఎస్.పి.తో పొత్తు పెట్టుకోమని సంబూద్రిపాద్ స్పష్టీకరణ

కొజికోడ్, ఫిబ్రవరి 6 (యు ఎన్ ఐ)

ఎస్. ఎస్. పితో తమ పార్టీ ఎట్టి పొత్తు పెట్టుకొనదని కమ్యూనిస్టుపార్టీ నాయకుడు ఇ. ఎం ఎస్. నంబూద్రిపాద్ నేడు స్పష్టం చేశారు.

కొత్తగా ఏర్పడిన సోషలిస్టు వ్రోంట్‌తో సంబంధాలు పెట్టుకొనకుండే తమ పార్టీ కర్షకబలాల పార్టీ, కేరళ కోషలిస్టు పార్టీలతో నర్దుబాట్లు చేసుకొనడానికి సిద్ధమేనని నంబూద్రిపాద్ తెలిపారు

కాంగ్రెస్‌వర్గాలఐక్యతకై కలకత్తాలో సామూహిక నిరశన దీక్ష

కలకత్తా, ఫిబ్రవరి 6 (యు.ఎన్.ఐ)

కాంగ్రెస్ వర్గాలలో ఐక్యత, ఎన్నికల బాయిదాను కోరుతూ ఇక్కడ గాంధీ విగ్రహంముందు కాంగ్రెస్ ఐక్య పరిషత్ సభ్యులు మరొక 16 మంది సామూహిక నిరశన దీక్షను ప్రారంభించారు.

హోటలుపై విద్యార్థుల దాడిఫలితంగా నెల్లూరులో నిషేధాజ్ఞలు

(ఆంధ్రభూమి విలేకరి)
నెల్లూరు, ఫిబ్రవరి 6

అల్పాహార పదార్థాల రేట్లు పెంచుతున్నారనే కారణం చేసినందుకు విరసనగా గత మంగళవారంనాడు ఇక్కడి విద్యార్థులు మెయిన్‌రోడ్డులోని ఒక హోటల్‌పై దాడిజరిపిన వలితంగా పోలీసు అధికారులు వారంరోజులపాటు ప్రదర్శనలు, ఊరేగింపులు జరుగరాదని నిషేధాజ్ఞలు జారీచేశారు.

పశ్చిమ ఆసియాలో పోరాట విరమణ మరొక నెల పొడిగింపు

కైరో, ఫిబ్రవరి 6 (ఏ పి)

పశ్చిమ ఆసియాలో పోరాట విరమణను మరొక 90 రోజులకు పొడిగిస్తూ ఐక్యరాజ్యసమితి అధ్యక్షులు అన్వర్‌సాదత్ గతరాత్రి ఒక ప్రకటన చేశారు. మార్చి 7వ తేదీలోగా సూయెజ్ కాలువ తూర్పు ఒడ్డుమండి ఇజ్రాయెల్ తన సైన్యాలను ఉపసంహరించాలని ఆయన కోరాడు. ఇజ్రాయెల్ తన సైన్యాన్ని ఉపసంహరించే పక్షంలో సూయెజ్ కాలువను అంతర్జాతీయ వాణిజ్యానికై తమ ప్రభుత్వం తెరువగలదని అన్వర్‌సాదత్ ప్రకటించారు.

బ్రిటన్‌లో పోస్టల్ సమ్మెవల్ల విదేశీ విద్యార్థుల ఇబ్బందులు

లండన్, ఫిబ్రవరి 6 (రాయిటర్)

బ్రిటన్‌లో మూడు వారాలనుండి జరుగుతున్న పోస్టల్ సమ్మెవల్ల కమ్యూనికేషన్స్ వ్యవస్థ స్తంభించిపోయి వేలాది విదేశీ విద్యార్థులు అడుగుకొనితిని మనుగడ సాగించవలసి వస్తున్నది. పోస్టల్ సమ్మెవల్ల ఈ విద్యార్థులకు విదేశాల నుండి వచ్చిన ఉత్తరాలు, టెలిగ్రామ్‌లు, మనీ ఆర్డర్లు, చెక్కులు గ్రాంటులు అందకుండా పోతున్నవి

వివిధ దేశాల దౌత్యకార్యాలయాలవారు కూడా తమ దేశాల విద్యార్థులకు సహాయం చేసే స్థితిలో లేకుండా పోతున్నారు.

వివిధ రాష్ట్రాలలో నామినేషన్లు

(1వ పేజీ తరువాయి)

వున్నారు. గిరిడ్ నియోజకవర్గంలో బాలలైన 8, భక్త నియోజకవర్గంనుండి దాఖలైన 9, హజారిబాగ్ నియోజకవర్గంనుండి దాఖలైన 10 నామినేషన్లు క్రమంగా ఉన్నవి

నాగాలాండ్

కొహిమా: నాగాలాండ్‌లో ఉన్న ఒకే ఒక లోక్‌సభ నియోజకవర్గంలో కేంద్ర వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. పి జామీర్‌కు, ప్రతిపక్షాల ఐక్యసంఘటన అభ్యర్థి శ్రీ పి. కేవిచుజాకు మధ్య ముఖాముఖి పోటీ జరుగుతుంది.

అస్సాం

షిల్లాంగ్: అస్సాం రాష్ట్రంలోని 14 లోక్‌సభ స్థానాలకు 88 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో ప్రముఖులు కేంద్ర మంత్రి ఫక్రుద్దీన్‌అలీ అహమద్, రద్దయిన లోక్‌సభ డిప్యూటి స్పీకర్ శ్రీ జి జి. స్వెల్, శ్రీ మొయినుల్ హక్‌చౌధరి ప్రజాసోషలిస్టుపార్టీ వాయకుడు శ్రీ హేమ్‌బారువా

రాజస్థాన్

జయపూర్: నాలుగు పార్టీల జాతీయ ప్రజాస్వామిక సంఘటన పార్టీల మధ్య మొత్తం 28 లోక్‌సభ స్థానాలకు సంఘర్షణంగా అంగీకారం కుదిరినదని శ్రీ నరేశ్ చంద్ర అగ్రవాల్ ప్రకటించారు జనసంఘం, స్వతంత్రపార్టీ ఎస్.ఎస్.పి. ప్రతిపక్ష కాంగ్రెసు పార్టీలు ఈ ప్రజంటులో ఉన్నాయి.

స్వతంత్రపార్టి 6, జనసంఘం 7, ఎస్ ఎస్ పి 8, ప్రతిపక్ష కాంగ్రెసు రెండు సీట్లలో పోటీచెయ్యడానికి మూడు స్థానాలలో ఇండిపెండెంట్లను బలపరచడానికి నిర్ణయమైనది బి కె. డి. పక్షాన పోటీ చేస్తున్న భరత్‌పూర్ సంస్థానాధీశుని బలపరచాలని నిర్ణయించారు.

గోవా

పానాజి: పానాజి నియోజకవర్గంనుండి మహారాష్ట్రవాది గోమంతకదళ్ అభ్యర్థిగా ప్రముఖ గనియజమాని, గోవా గని యజమానిసంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. ఎస్ తలావుల్కర్ నేడు నామినేషను దాఖలు చేశారు

బంగ్లా కాంగ్రెసు

లోక్‌సభకుగాని, విధానసభకుగాని ఎన్నికల నర్దుబాట్లకై అధికార కాంగ్రెసుతో సంప్రదింపులు తిరిగి ప్రారంభించే ప్రశ్నే లేదని బంగా కాంగ్రెసు నాయకుడు శ్రీ హరిదాస్ మిత్రా నేడు స్పష్టంచేశారు

జనసంఘం

